TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 157 మంగళవారం, మే 12, 2026, పేజీలు - 08 వెల : 4/-

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 94906 17666

### తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా

# గద్వాల విజయలక్ష్మి



హైదరాబాద్, మే11 : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర మహిళా కమిషన్‌కు కొత్త నియామకాలు చేపట్టింది. మహిళా హక్కుల పరిరక్షణ, మహిళా సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం కీలకమైన తెలంగాణ మహిళా కమిషన్‌కు చైర్ పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మిని నియమించింది. అలాగే కమిషన్ సభ్యులుగా ప్రభుత్వం పలువురు ప్రముఖ మహిళలకు అవకాశం కల్పించింది. ఈ నియామకాల్లో తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవ, మహిళా హక్కుల ఉద్యమాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మకు అవకాశం. తెలంగా ణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించిం ది. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంత చారి త్యాగం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నియామకంతో తెలంగాణ ఉద్యమ కుటుం బాలకు ప్రభుత్వం గౌరవం ఇచ్చినట్లయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. చాకలి ఐలమ్మ మనవరా లు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను కూడా కమిషన్ సభ్యురాలిగా కాంగ్రెస్ సర్కార్ నియమించింది. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆమె కుటుంబానికి ఈ నియామకంతో ప్రాధాన్యం సంతరించుకుంది. మరికొంత మందికి సభ్యులుగా అవకాశం. మహిళా కమిషన్ సభ్యులుగా శశికళ యాదవ్ రెడ్డి, సదాలక్ష్మి, రాధాభాయి, ఉజ్మా షకీరాలను కూడా తెలంగాణ ప్రభుత్వం నియమించింది. వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది.

### ఎంకే స్టాలిన్‌తో తమిళనాడు


## సీఎం విజయ్ భేటీ



చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌ను ఆయన నివాసం లో సోమవారం మర్యాదపూర్వకం గా కలిశారు. ఆ తర్వాత ఆయన వివిధ పార్టీల నేతలతోనూ మర్యాదపూర్వంగా కలిసి, వారితో మాట్లాడారు. తమిళనాడు 17వ అసెంబ్లీ తొలి సమావేశాలు ఈ రోజు అంటే మే 11న ప్రారంభమయ్యాయి. నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు ప్రమా ణ స్వీకారం చేశారు. అసెంబ్లీ మొదటి రోజు సమావేశా లు ముగిసిన తర్వాత, సీఎం విజయ్, మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ ఇంటికి వెళ్లారు. ఆయనకు డీఎంకే శాసనసభ కమిటీ అధ్యక్షుడు స్టాలిన్ స్వాగ తం పలి కారు. స్టాలిన్ పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించా రు. అనంతరం విజయ్, స్టాలిన్‌కు శాలువా కప్పి సత్కరించారు. వారితో కొద్దిసేపు మాట్లాడిన తర్వాత సీఎం విజయ్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

### టెన్ ప్లస్ టూ విధానం లేకపోవటం వల్లే పది తర్వాత

# డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయి



హైదరాబాద్: విద్యా వ్యవస్థకు సంబంధించి రూ.1100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈ రంగంలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైందని తెలపారు. వివక్ష వల్లే 1969లో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందని, అప్పటి నుంచి దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ సాధించుకున్నామని గుర్తు చేశారు. వర్సిటీలు నిర్లక్ష్యానికి గురైతే మన విద్యా వ్యవస్థ ప్రమాణాలు పడిపోతాయని గ్రహించామని, ఉత్తమ విద్యా ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యా వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణను నీతిఆయోగ్ అభినందించింది : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల టీచర్ల పోస్టులను భర్తీ చేసిందన్న సీఎం 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి, నియామకపత్రాలు అందించామని తెలిపారు. 20 ఏళ్లపాటు ప్రభుత్వ టీచర్లకు పదోన్నతులు ఉండలేదని ఆరోపించారు. వివాదాలకు తావులేకుండా 36 వేల మంది టీచర్లను బదిలీ చేశామని అన్నారు. 4 అంశాల్లో తెలంగాణను నీతిఆయోగ్ అభినందించిందని గుర్తు చేశారు. 27 వేల పాఠశాలల్లో 19 లక్షల మంది పేద విద్యార్థులు చదువుతున్నారని. రాష్ట్రంలో విద్యార్థులు, టీచర్ నిష్పత్తి 17:1 గా ఉందని అన్నారు. పది తర్వాత డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయి : ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను మనం అధిగమించాలని సీఎం తెలిపారు. ఫలితాల్లో ప్రైవేటుతో పోలిస్తే ఎందుకు వెనకబడి ఉన్నామో ఆలోచించాలని కోరారు. కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యాశాఖకు నిధులు 15శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. విదేశాల్లో విద్యా విధానంపై అధ్యయనం చేయాలని టీచర్లను పంపిస్తున్నామని, ఇప్పటికే కొంతమంది టీచర్లు ఫిన్లాండ్‌లో అధ్యయనం చేసి వచ్చారని పేర్కొన్నారు. విద్యతో పాటు పిల్లలను సాంకేతిక నైపుణ్యాలు, క్రీడల్లో తీర్చిదిద్దాలని, విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని వెల్లడించారు. మనం మాత్రం ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే కొనసాగిస్తున్నామని, టెన్ ప్లస్ టూ విధానం లేకపోవటం వల్ల పది తర్వాత డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. "ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు అంటూ కులానికొక రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశారు. వేర్వేరు రెసిడెన్షియల్స్ వల్ల కులవివక్ష పెరుగుతుందని మేం గ్రహించాం. కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 9 వస్తువులతో కూడిన విద్యా కిట్‌ను అందివ్వనున్నాం. విద్యార్థులకు ఇచ్చే ఎడ్యుకేషన్ కిట్ కోసం రూ.1100 కోట్లు కేటాయించాం. ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను నిర్మించే వేదికలుగా మారాలి'

## బండి భగీరథ్‌పై విచారణ

# మొదలుపెట్టండి

- డీజీపీకి రేవంత్‌రెడ్డి ఆదేశం
- బండి భగీరథ్‌పై నమోదైన కేసులో వెంటనే విచారణ మొదలుపెట్టాలన్న సీఎం రేవంత్ రెడ్డి
- ఈ నెల 8నే ఫిర్యాదు వస్తే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్న
- సిబ్బంది బిజీగా ఉన్నారన్న డీజీపీ



హైదరాబాద్ :కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి భగీరథ్‌పై నమోదైన కేసులో వెంటనే విచారణ మొదలుపెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ నెల 8నే ఫిర్యాదు వస్తే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీని సీఎం ప్రశ్నిం చారు. కేసు వివరాలను రేవంత్‌రెడ్డికి డీజీపీ వివరించారు. ప్రధాని మోదీ పర్యటన ఏర్పా ట్లలో సిబ్బంది బిజీగా ఉన్నారని తెలిపారు. కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీంలను ఏర్పా టు చేయాలని ముఖ్యమంత్రి డీజీపీని ఆదేశి ంచారు. కేసు దర్యాప్తును పర్యవేక్షించాలని కూకట్‌పల్లి డీసీపీకి ఆదేశం : బండి భగీరథ్ కేసు దర్యాప్తును పర్యవేక్షించాలని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్‌ను డీజీపీ ఆదేశించారు. కేసు పర్యవేక్షణ బాధ్యతలు డీసీపీ అప్పగించారు. పోక్సో కేసు కావడంతో దర్యాప్తును మహిళా అధికారికి అప్పగించారు. విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు : మరోవైపు బండి భగీరథ పోక్సో కేసుపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించింది. సీపీ నుంచి కమిషన్ ఛైర్‌పర్సన్ తెప్పించుకున్నారు. పోక్సో కేసు విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు. బండి భగీరథ్ కేసుతో బీజేపీకి సంబంధంలేదు : బండి భగీరథ్ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కేసుతో బీజేపీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. బండి సంజయ్ కుటుంబీకుల జోక్యం ఉంటే విచారణ చేయించాలని కోరారు. బండి సంజయ్ కుటుంబంలో జరిగిన అంశం బీజేపీకి సంబంధం లేదన్నారు. బండి సంజయ్ తమ నాయకుడని, కేంద్రమంత్రిని పేర్కొన్నారు. బండి సంజయ్‌కు కేసుతో సంబంధం లేదన్న ఆయన, కేసుతో సంజయ్‌కు సంబంధం ఉంటే ఆయనపై చట్టపరమైన చర్యలు ఉంటాయని వెల్లడించారు. "బండి సంజయ్ కుటుంబంలో జరిగిన అంశం. బీజేపీకి సంబంధంలేదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. బండి సంజయ్ కుటుంబీకుల జోక్యం ఉంటే విచారణ చేయించాలి. బండి సంజయ్ మా నాయకుడు. బండి సంజయ్‌కు కేసుతో సంబంధం లేదు. బండి సంజయ్‌కు సంబంధముంటే చట్టపర మైన చర్యలు ఉంటాయి" - రామచందర్‌రావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుబండి సంజయ్ కేసు దర్యాప్తును ప్రభావితం చేయొద్దు : కేంద్రమంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యుడిపై ఆరోపణలు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఘటనపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని బాధ్యతగల కేంద్రమంత్రి బండి సంజయ్‌గా ఆదేశించాలని, బండి సంజయ్ కేసు దర్యాప్తును ప్రభావితం చేయొద్దని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని పోలీసులకు ఆదేశించామని గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వెళ్తే పోలీసులైనా రేపు కోర్టు ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందని హెచ్చరించారు.

### దేశంలో ఉత్తమ వేతన నమూనాలను తెలంగాణలో


# అమలు చేస్తాం



హైదరాబాద్ మే11 : కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానిం చారు. కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని పేర్కొ న్నారు. ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షత న కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం (సోమవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చిం చారు. ఈ సమావేశానికి మంత్రులు, అధికారు లు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. శాస్త్రీయంగా కనీస వేతనాల సవరణ చేపడతామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇతర రాష్ట్రాల కనీస వేతన విధానాలపై సమీక్షిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్ ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు ఉండాలని కమిటీ సభ్యులు తెలిపారు. కేవలం అంకెల్లో కాదని.. వాస్తవ అవసరాలకు తగ్గట్టే వేతనాలు ఉండాలని చెప్పుకొచ్చారు. దేశంలో ఉత్తమ వేతన నమూనాలను తెలంగాణలో అమలు చేస్తామని భట్టి విక్రమార్క అన్నారు. కార్మికుల పక్షపాతి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతా మని స్పష్టం చేశారు. అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులకు లాభం చేకూరేలా చర్యలు చేపడతామని అన్నారు. అన్నివర్గాల అభిప్రా యాలతో త్వరలోనే తుది నిర్ణయం తీసు కుంటామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### లంకె బిందెల కోసమే పురాతమైన ఆలయాలను

# కూల్చివేస్తున్నారు



హైదరాబాద్ : లంకెబిందెల కోసమే పురాతమైన ఆలయాలను కూల్చివేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కూల్చడం తప్ప కట్టడం రాదని శాసనసభ విపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వరంగల్ జిల్లా ఖానపురం మండలం అశోక్ నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన 800 ఏండ్ల చారిత్రక కాకతీయ కట్టడం శివాలయాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..గుప్త నిధుల కోసం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్మాణం కోసం అయితే అర్ధరాత్రి తవ్వకాలు ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. గర్భగుడి కింద 24 అడుగుల లోతు తవ్వాకాలు చేపట్టారని పురావస్తు శాఖ తేల్చింది. ఆలయాల కూల్చివేతపై ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుంత్వం రాగానే దేవాదాయ శాఖ భూమి ప్రభుత్వ భూమిగా మారిందన్నారు. గుప్త నిధుల వేటలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారన్నారు. పేదల ఇళ్లతో పాటు గుళ్లను కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం



ఢిల్లీ, మే 11 : పారిశ్రామిక పురోగతిలో సీఐఐది కీలక పాత్ర అని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో లక్ష్యాలు చేరుకోవచ్చని వివరిం చారు. 1990 నాటి ఆర్థిక సంస్కరణల ఫలితా లను ఇప్పుడు చూస్తున్నామని చెప్పుకొచ్చారు. (సోమవారం) ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగి ంచారు. ప్రధాని మోదీ సుస్థిరమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలని మోదీ సూచించారని అన్నారు. ప్రపంచంపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం..సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. ప్రపంచంపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉందని వెల్లడిం చారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత్ పై పడకుండా కేంద్ర ప్రభుత్వం చూసిందని తెలిపారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు.. క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోందని వివరించారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చా రు. భారత ఆర్థికవృద్ధి వేగంగా కదులుతోందని అన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం ఆంధ్ర ప్రదేశ్ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రోడ్ల అభివృద్ధిపై

## తెలంగాణ ప్రభుత్వం ఫోకస్



హైదరాబాద్, మే11 : హ్యామ్ ప్రాజెక్ట్ పురోగతిపై తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ( (సోమవారం) సచివాలయంలో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు. హ్యామ్ ప్రాజెక్ట్ టెండర్ ప్రక్రియపై అధికారులను ఆరా తీశారు. దేశవ్యాప్తంగా ఎన్‌హెచ్ఏఐ, ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న హ్యామ్ మోడల్ వివరాలు మంత్రికి వివరించా రు అధికారులు. బిటుమెన్ ధర మెట్రిక్ టన్ను కు రూ.44 వేల నుంచి రూ.89 వేలకు పెరిగిం దని తెలిపారు. బిటుమెన్ ధరల్లో దాదాపు వంద శాతం పెరుగుదల నమోదైందని అధికారులు వివరించారు. జీఎస్టీ అదనపు భారం, ఇతర మెయింటెనెన్స్, పశ్చిమాసియ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ధరలు పెరగడానికి కూడా ఓ కారణమని అధికారులు పేర్కొన్నారు. గుజరాత్‌లో 66శాతం, మహారాష్ట్రలో 47శాతం ధరలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ధరలు తక్కువగా ఉన్నాయని వెల్లడించారు. రూ.4 నుంచి రూ.5 లక్షల కోట్లతో దేశంలో 374కు పైగా హ్యామ్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. నాణ్యమైన మౌలిక వసతుల అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని చెప్పుకొచ్చారు. మొత్తం 6,092 కిలోమీటర్ల పొడవుతో 34 ప్యాకేజీలుగా హ్యామ్ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. హ్యామ్ తుది అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డితో (మంగళవారం) లేదా (బుధవారం) కలిసి చర్చిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు

మంగళవారం,
మే 12, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## మాజీ శాసన సభ్యులు అంజయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గిరాయ గుట్ట తండా సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్





**నమస్తే భారత్ షాద్ నగర్ మే 11:**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మంచి మనసున్న మనిషి, కల్మషం లేని వ్యక్తి, మంచితనానికి మారుపేరు మా అభిమాన నేత షాద్ నగర్ మాజీ శాసన సభ్యులు శ్రీ ఎల్లనమోనీ అంజయ్యా యాదవ్ టీ ఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ లో కలిసి శాలువతో సన్మానించి కేక్ కట్ చేయించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గిరాయ గుట్ట తండా సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, ఫరూక్ నగర్ మండల టీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ వార్డు సభ్యులు సరిత కిషన్ , యువకులు శ్రీను, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా, ఏటూరు నాగారం మండలం వీరాపురం గ్రామానికి చెందిన మండల తుడుం దెబ్బ మాజీ అధ్యక్షుడు సోలం సురేష్

**- గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం అత్యంత విచారకరం**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
ఏటూరు నాగారం మండలం ఈవిషయాన్ని తెలుసుకున్న గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు పార్టీ అభివృద్ధి కోసం సురేష్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు
అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

## మరిపెడ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జీవో పత్రాలను దగ్ధం

**-సి ఐ టి యు మండల నాయకులు కొండ ఉప్పలయ్య**



**నమస్తే భారత్ :-మరిపెడ**
కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ తీసుకురావటం దురదృష్టకరమని కార్మికులకు నష్టం చేసే ఈ కోడ్ ను వెంటనే రద్దు చేయాలని రద్దు చేసేంతవరకు కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాన్ని ఉదృతం చేయాలని సిఐటియు మరిపెడ మండల నాయకులు కొండ ఉప్పలయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో నోట్ పై చేసిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మరిపెడ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జీవో పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతను జరపకుండా కార్మికుల అభిప్రాయాలు తీసుకోకుండా నిద్రాష్టంగా తొలగించడం కేంద్ర ప్రభుత్వం కార్మికులపై కక్షగట్టిందని విమర్శించారు. ఇటీవల కాలంలో బీహార్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి పూనుకుంటుందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలు కార్మిక శ్రేయస్సు కోరే విధంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ కార్మిక హక్కులను అణిచివేసే విధంగా ఉన్నట్లు ఉప్పలయ్య మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా కార్మిక వర్గం కన్నెర చేసిందన్నారు. దేశవ్యాప్తంగా జరిగే పోరాటాలకు కార్మికులు ఐక్యంగా ఉండి ముందుకు రావాలని ఉప్పలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొండ వెంకన్న సురబోయిన బిక్షం జనక సైదులు హేమ శ్రీను జామ్లు మంగమ్మ లక్ష్మి మల్లయ్య ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు

**- క్రీడల్లో రాణించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**
**- సిఐ దయాకర్ ఎస్సై కమాలకర్**



**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు
యువతను క్రీడల వైపు మల్లించి చెడు అలవాట్లకు దూరం



చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐ దయాకర్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని యువతకు పిలుపునిచ్చారు సైబర్ క్రైమ్ డ్రంక్ అండ్ డ్రైవ్ హెల్మెట్ వాడకం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందని యువత ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పడతాయన్నారు



ఈ కార్యక్రమంలో నార్లాపూర్ ఎస్ఐ కమలాకర్ పాల్గొని యువతకు ప్రోత్సాహం అందించారు మేడారం సర్పంచ్ పిరిల వెంకన్న పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు కూడా హాజరయ్యారు నార్లపూర్ సర్పంచ్ తోలెం కృష్ణతో పాటు గ్రామ యువత క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు
టోర్నమెంట్లో ఉత్సాహంగా పాల్గొన్న జట్లను పోలీసులు అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు యువతలో సానుకూల మార్పు తెస్తాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

# అనారోగ్యాన్ని జయించి చదువులో విజయం సాధించిన హస్మిత



**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని తురుమలగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ హస్మిత పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంది. పేద కుటుంబానికి చెందిన హస్మిత కష్టాలను లెక్కచేయకుండా చదువుపై దృష్టి పెట్టి మంచి ఫలితాన్ని సాధించింది.ఆమె తల్లిదండ్రులు గుగులోత్ శంకర్ నాయక్, అరుణ దంపతులు కుమార్తె విజయంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శంకర్ నాయక్ హైదరాబాద్‌లోని ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థ లో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కుమార్తె చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా కృషి చేశారు.హస్మిత గత ఆగస్టు నెల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఆరోగ్యం సహకరించని పరిస్థితుల్లో కూడా ఆమె చదువును ఆపలేదు.ఇంట్లోనే ఉంటూ పాఠాలను చదివి పరీక్షలకు సిద్ధమైంది. శారీరక ఇబ్బందులు ఎదురైనా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు.పట్టుదలతో ప్రతిరోజూ చదువుపై శ్రద్ధ పెట్టింది. పరీక్షల్లో మంచి ఫలితం సాధించాలనే లక్ష్యంతో కష్టపడింది. ఆమె కృషికి తగిన ఫలితం దక్కింది. పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 560 మార్కులు సాధించింది.ఈ ఫలితం కుటుంబ సభ్యులకు అపార ఆనందాన్ని కలిగించింది.గ్రామ ప్రజలు హస్మితను అభినందించారు. అనారోగ్యాన్ని జయించి చదువులో విజయం సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. ఆమె విజయగాథ ఇతర విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. కష్టపడితే తప్పకుండా విజయం సాధించవచ్చని హస్మిత నిరూపించిందన్నారు.ఆమె పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయులు తెలిపారు.సమస్యలు వచ్చినప్పుడు నిరుత్సాహపడకుండా ముందుకు సాగాలని సూచించారు.హస్మిత చదువుపై చూపిన నిబద్ధత ప్రశంసనీయమన్నారు.ఆర్థిక, ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ లక్ష్యాన్ని వదలకుండా ముందుకు సాగిందన్నారు. గ్రామ పెద్దలు కూడా హస్మితను అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కష్టానికి తగిన ఫలితం దక్కిందన్నారు. కుమార్తె విజయంతో కుటుంబంలో ఆనంద వాతావరణం నెలకొంది.పరిచయస్తులు, బంధువులు హస్మిత ఇంటికి వెళ్లి అభినందనలు తెలిపారు. గ్రామంలోని చిన్నారులు కూడా హస్మితను ఆదర్శంగా తీసుకోవాలని పెద్దలు సూచించారు. చదువుపై ఏకాగ్రత ఉంటే ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించవచ్చని చెప్పారు. హస్మిత సాధించిన మార్కులు గ్రామానికి గర్వకారణమయ్యాయి.ప్రభుత్వం ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.హస్మిత భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. తన విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహమే కారణమని హస్మిత తెలిపింది. మరింత కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సంకల్పించిందని పేర్కొంది.అనారోగ్యాన్ని లెక్కచేయకుండా సాధించిన ఈ విజయం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# డ్రైనేజీ కాలువలో పడిన గేదెకు ప్రాణదాతగా నిలిచిన కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**నమస్తే భారత్ భద్రాది కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
కరకగూడెం మండల కేంద్రంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే ఘటన చోటుచేసుకుంది.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ప్రమాదవశాత్తు ఓ గేదె డ్రైనేజీ కాలువలో పడిపోయి తీవ్ర ఇబ్బందులకు గురైంది.కాలువ లోతుగా ఉండటంతో గేదె బయటకు రావడానికి తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ సాధ్యపడలేదు. గేదె అరుపులు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు.సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించిన ఆయన ఆలస్యం చేయకుండా రక్షణ చర్యలు ప్రారంభించారు.స్థానిక ప్రజలను సమన్వయం చేస్తూ గేదెను కాపాడేందుకు చర్యలు చేపట్టారు. కాలువలో చిక్కుకున్న గేదె మరింత ప్రమాదంలో పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. తక్షణమే జేసీబీని ఏర్పాటు చేసి సహాయక చర్యలను వేగవంతం చేశారు.స్వయంగా అక్కడే నిలబడి రక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గేదెకు ఎలాంటి గాయాలు కాకుండా జాగ్రత్తగా బయటకు తీయాలని సూచనలు ఇచ్చారు. స్థానిక యువకులు, గ్రామస్తులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. చాలా సేపటి ప్రయత్నాల అనంతరం గేదెను సురక్షితంగా బయటకు తీశారు.



గేదె బయటకు రావడంతో అక్కడ ఉన్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రక్షణ అనంతరం గేదెను పరిశీలించి యజమానికి అప్పగించారు. గేదె ప్రాణాలను కాపాడడంలో సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ చూపిన చొరవ అందరినీ ఆకట్టుకుంది. ప్రజల సమస్యలకే కాదు మూగజీవాల ప్రాణాల విషయంలో కూడా స్పందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న జంతువును రక్షించడంలో ఆయన చూపిన మానవత్వం ప్రశంసనీయమన్నా రు. సేవాభావం కలిగిన నాయకుడిగా ఆయన మరోసారి నిరూపించుకున్నారని గ్రామస్తులు కొనియాడారు.అత్యవసర సమయంలో వెంటనే స్పందించడం గొప్ప విషయమని పలువురు అభిప్రాయపడ్డారు.జంతువుల పట్ల ప్రేమ, కరుణ కలిగి ఉండాలని ఈ ఘటన సందేశం ఇస్తోందన్నారు. కాలువల వద్ద భద్రతా చర్యలు మరింత పెంచాలని స్థానికులు కోరారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల మధ్య ఉండే నాయకుడే నిజమైన నాయకుడని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారని స్థానికులు తెలిపారు. ఏ సమస్య




వచ్చినా వెంటనే స్పందిస్తారని ప్రజలు చెప్పారు. ఈ ఘటనతో మండలంలో ఆయనపై మరింత గౌరవం పెరిగిందన్నారు. మానవత్వం చాటిన ఈ ఘటన ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశమైంది.సమయస్ఫూర్తితో స్పందించి మూగజీవి ప్రాణాన్ని కాపాడినం దుకు ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.జంతువుల పట్ల దయ చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు పేర్కొన్నారు.సహాయక చర్యల్లో పాల్గొన్న స్థానిక యువకులను కూడా ప్రజలు అభినందించారు. పంచాయతీ సిబ్బంది సహకారం కూడా అభినందనీయమని తెలిపారు.వ్యాపారస్తులు, గ్రామస్తులు కలిసి సహాయం చేయడం సామాజిక బాధ్యతకు నిదర్శనమన్నారు.మూగజీవి ప్రాణాలను కాపాడేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయడం హర్షణీయమ ని పేర్కొన్నారు.ఈ ఘటన కరకగూడెం మండలంలో మానవత్వానికి ప్రతీకగా నిలిచింది.సమాజంలో సేవా భావం ఇంకా ఉందనే విషయాన్ని ఈ సంఘటన మరోసారి చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో స్థానికులు, వ్యాపారస్తులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగణన ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్





**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

జనగణన కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి ప్రారంభమైన ఇంటింటి సర్వే అత్యంత కీలకమైన ప్రక్రియ అని, అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహ గణన ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రత్యేక చార్జ్ అధికారులు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు సర్వే పూర్తైన అనంతరం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యూమరేటర్ కిట్లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే అదనంగా మరిన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.నేటి నుండి ప్రారంభమైన గృహ గణన ప్రక్రియ జూన్ 9వ తేదీ వరకు కొనసాగనుందని తెలిపారు. ఈ కాలంలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి నిర్దేశిత ఫార్మాట్‌లో వివరాలను నమోదు చేయనున్నారని చెప్పారు. ఇంటి నంబర్, గదుల సంఖ్య, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు, ద్విచక్ర వాహనాలు లేదా కార్ల వివరాలు, మొబైల్ నంబర్ వంటి సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు . ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనలో ఈ గణాంకాలు కీలకంగా ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జనగణన సర్వేను విజయవంతం చేయాలని సూచించారు

# నూతనగా.ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసిన

**- ఎమ్మార్పీఎస్ మండల నాయకులు**



**వార్త ప్రతిక :-నర్సింహులపేట**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన ఎస్సై బానోత్ వెంకన్న ని ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా ,శాలువా తో సన్మానించడం జరిగింది,, మండలంలోని శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవరించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరుకున్నారు.. ఈ యొక్క కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందుల పరిశురాములు మాదిగ, మరియు మరిపెడ మండల అధ్యక్షులు అయినాల వెంకన్న.మాదిగ,మహాభూబాబాద్ ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రటరీ ,కొమిరె ఉపేందర్ మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు,మహేష్, యాకన్న, వెంకన్న, భిక్షపతి, పుల్లయ్య, నాయకులు పాల్గొన్నారు

# అమరవీరుల స్పూర్తితో బహుజన రాజ్యం

**- త్యాగధనులు కలలుకన్న రాజ్యం కోసం ఐక్యమవుధాం**

**- స్వర్గీయ రాములు వర్ధంతిలో టి ఆర్ పి పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క**



**నమస్తే భారత్: హనుమకొండ**

పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల స్పూర్తితో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణలో బహుజన రాజ్యం స్థాపించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పటేల్ వనజ పిలుపునిచ్చారు. వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెంలో మాజీ మావోయిస్టు నేత కామ్రేడ్ రాములు 12 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పటేల్ వనజ మావోయిస్టు నేత సాంబశివుడు, రాములు ల స్తూపాల వద్ద పూలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలను కొనసాగించి వారి స్పూర్తితో బహుజన రాజ్య స్థాపన కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన సాంబశివుడు, రాములు ఇద్దరు సోదరులు పీడిత ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. ఉద్యమకారులను జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపునిస్తున్న పాలకులు జనంలో కలిసిన ఉద్యమకారులను ఎన్నో వేధింపులకు గురిచేయడమే కాకుండా నయీం లాంటి నరహంతకులతో బెల్లి లలిత, సాంబశివుడు, రాములు లాంటి ఎంతో మంది ఉద్యమకారులను హత్యలు చేయించారని ఆమె అన్నారు. అమరుల స్పూర్తితో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం కృషి చేయాలని అన్నారు. మెజార్టీ ప్రజలైన బహుజనులు ఆధిపత్య దోపిడీ కులాల పాలనలో స్వాభిమానం లేకుండా దోపిడీకి గురవుతున్నారని అన్నారు. దోపిడీ కులాల పాలన నుండి విముక్తి కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఏర్పాటు చేసిన తీన్మార్ మల్లన్న పార్టీలో ప్రజాఉద్యమకారులు, బహుజన ఉద్యమకారులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున చేరి రాష్ట్రంలో నీతి పాలనను నిర్మితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న టి ఆర్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వట్టే జానయ్య మాట్లాడుతూ... సాంబశివుడు, రాములు త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాల స్పూర్తితో





గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేసి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మితం చేసి పేద ప్రజల రాజ్యాన్ని స్థాపించి దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోనపురి రాములు సతీమణి కోనపురి కవిత, రాములు కుమారుడు క్రాంతి, సాంబశివుడు కూతురు కావ్య, కోనపురి రాములు బావ నారి నరసింహ, టి ఆర్ పి రాష్ట్ర నాయకులు గిరగాని బిక్షపతి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, న్యాయవాదులు జన్ను పద్మ, కర్రు పావని, ఉద్యమ సహచరులు శ్రీశైలం, శంకరన్న, రాసాల బాలస్వామి, దాసిరెడ్డి గూడెం సర్పంచ్ రాపోలు గోపి, సింగిల్ విండో చైర్మన్ సుర్కంటి వెంకటరెడ్డి, జర్నలిస్ట్ దామోదర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ కొమరెల్లి సంజీవరెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి రెడ్ల రేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య, శంకర్ గౌడ్, బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు దేగల పాండరి, ఎండి అప్రోచ్, బల్గురి నరేష్ రెడ్డి, కూచుమల్ల సుధాకర్, సత్యనారాయణ, ఎండి అజ్జు, శ్రీశైలం, సాంబశివుడు, రాముల అభిమానులు వివిధ పార్టీల నాయకులు పాల్గొని వారి స్థూపాల వద్ద ఘన నివాళులర్పించారు.

# బెల్ట్ షాపులను మూసివేయించండి, లేదంటే పిల్లలతో పాటు ఆత్మహత్యే గతి - కలెక్టర్‌కు ఓ ఇల్లాలి విజ్ఞప్తి




**సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట గ్రామంలో చోటు చేసుకున్న ఘటన మరోసారి బెల్ట్ షాపుల దుష్పరిణామాలను వెలుగులోకి తీసుకొచ్చింది. గ్రామానికి చెందిన రూప అనే గృహిణి తన భర్త నీరుడి పాండు రోజూ అతిగా మద్యం సేవించి తనను, పిల్లలను వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబం నాశనం అవుతోందని, గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను మూసివేయాలని కోరుతూ ప్రజావాణిలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి వినతిపత్రం అందించారు.మాకు బతకడం కష్టమైంది : రూప తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త రోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి గొడవలు సృష్టిస్తున్నాడని, చిన్న చిన్న విషయాలకే కోపంతో దాడులకు దిగుతూ భార్యాభర్తల మధ్య కలహాలు పెరుగుతున్నాయని ఆమె వాపోయింది. ఈ పరిస్థితుల వల్ల పిల్లలు కూడా తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపింది. కుటుంబంలో ప్రశాంతత లేకుండా పోయిందని, మద్యం మత్తులో భర్త ప్రవర్తన మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేసింది.పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేదు : ఇంట్లో తరచూ గొడవలు జరుగుతుండటంతో పోలీసులను కూడా ఆశ్రయించినట్లు రూప తెలిపింది. అయితే సమస్యను తీవ్రంగా తీసుకోకుండా “మీరు మీరే సర్దుకుపోవాలి” అంటూ ఉచిత సలహాలు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించింది. కుటుంబ హింసకు గురవుతున్న మహిళకు సరైన రక్షణ కల్పించాల్సిన వ్యవస్థ స్పందించకపోవడం బాధాకరమని గ్రామస్థులు కూడా అభిప్రాయపడుతున్నారు.బెల్ట్ షాపులే ప్రధాన కారణం : తన భర్త మద్యం వ్యసనానికి గ్రామంలో నడుస్తున్న బెల్ట్ షాపులే కారణమని రూప పేర్కొంది. గ్రామాల్లో ప్రతి గల్లీకి ఒక బెల్ట్ షాప్ ఉన్నట్లుగా పరిస్థితి మారిపోయిందని, ఎప్పుడు కావాలంటే అప్పుడు మద్యం అందుబాటులో ఉండటంతో చాలామంది యువకులు, కుటుంబ పెద్దలు వ్యసనానికి గురవుతున్నారని ఆరోపించారు. మద్యం విక్రయాలపై కట్టడి లేకపోవడంతో పేద కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది.షాపులు మూయించకపోతే ఆత్మహ్యే దారి : బెల్ట్ షాపులను వెంటనే మూసివేసి తమ కుటుంబాన్ని కాపాడాలని రూప పిల్లలతో కలిసి ప్రజావాణిలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిని వేడుకుంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే తన భర్త మరింత మద్యం సేవించి హింసకు దిగే అవకాశం ఉందని, చివరకు తమకు ఆత్మహత్య తప్ప మరో మార్గం ఉండదని కన్నీటి పర్యంతమైంది. “నా భర్త గతంలో కల్లు మాత్రమే తాగేవాడు. ప్రస్తుతం రోజు అతిగా మద్యం తాగి నన్ను నా పిల్లలను కొట్టుతూ వేధిస్తున్నారు. ఇంట్లో డబ్బులు ఉండడం లేదు. రేషన్ బియ్యం అమ్ముకొని వచ్చిన డబ్బులతో మద్యం తాగుతున్నాడు. తాగి వచ్చి కొట్టడంతో వేరేవాళ్ల ఇంట్లో ఉండాల్సి వస్తోంది. నా పిల్లులు చదువు కూడా పాడవుతోంది. పరీక్షలు రాయనీయడం లేదు. పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. మీరు మీరు సర్దుకుపోవాలని పోలీసులు ఉచిత సలహాలు ఇస్తున్నారు. అందుకే బెల్ట్ షాప్ మూయించడం ఒక్కటే దారి అని ప్రజావాణిలో సబ్ కలెక్టర్?కి ఫిర్యాదు చేయడానికి వచ్చాను. బెల్ట్ షాప్ మూయకపోతే నా భర్త అతిగా మద్యం సేవించి గొడవలు ఎక్కువవుతాయి. ఇలాగే కొనసాగితే వేరే దారి లేక పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి ఏర్పడుతుంది” – రూప, బాధితురాలుఆమె మాటలు అక్కడున్న వారిని కలచివేశాయి.ఎక్సైజ్ అధికారులపై విమర్శలు : నారాయణఖేడ్ నియోజకవర్గంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పెరిగిపోవడానికి ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం నియంత్రణపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.“నా భర్త గతంలో కల్లు మాత్రమే తాగేవాడు. ప్రస్తుతం రోజు అతిగా మద్యం తాగి నన్ను నా పిల్లలను కొట్టుతూ వేధిస్తున్నారు. ఇంట్లో డబ్బులు ఉండడం లేదు. రేషన్ బియ్యం అమ్ముకొని వచ్చిన డబ్బులతో మద్యం తాగుతున్నాడు. తాగి వచ్చి కొట్టడంతో వేరేవాళ్ల ఇంట్లో ఉండాల్సి వస్తోంది. నా పిల్లులు చదువు కూడా పాడవుతోంది. పరీక్షలు రాయనీయడం లేదు. పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. మీరు మీరు సర్దుకుపోవాలని పోలీసులు ఉచిత సలహాలు ఇస్తున్నారు. అందుకే బెల్ట్ షాప్ మూయించడం ఒక్కటే దారి అని ప్రజావాణిలో సబ్ కలెక్టర్?కి ఫిర్యాదు చేయడానికి వచ్చాను. బెల్ట్ షాప్ మూయకపోతే నా భర్త అతిగా మద్యం సేవించి గొడవలు ఎక్కువవుతాయి. ఇలాగే కొనసాగితే వేరే దారి లేక పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి ఏర్పడుతుంది” – రూప, బాధితురాలుసమాజం స్పందించాల్సిన అవసరం : ఈ ఘటన కేవలం ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదని, గ్రామీణ సమాజంలో పెరుగుతున్న మద్యం వ్యసనానికి ప్రతిబింబమని సామాజికవేత్తలు అభిప్రాయపడ్డారు. బెల్ట్ షాపుల నియంత్రణ, కుటుంబ హింసపై తక్షణ స్పందన, మహిళలకు రక్షణ కల్పించడం వంటి అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలపారు. లేకపోతే ఇలాంటి కుటుంబ విషాదాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# గుప్త నిధుల కోసమే అర్ధరాత్రి కాకతీయుల నాటి చారిత్రక శివాలయం కూల్చివేత

**- బడి పేరుతో గుడిని కూల్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం**

**- లంక బిందెల వేటలో 24 అడుగుల తవ్వకాలు**

**- ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో 500 కోట్ల భారీ కుంభకోణ**

**- అశోక్ నగర్‌లో ధ్వంసమైన మట్టికోట శివాలయాన్ని పరిశీలించిన మాజీ మంత్రి హరీశ్ రావు.**



**ఖానాపురం మే 11 (నమస్తే భారత్ ) :**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేసిన 800 ఏళ్ల చరిత్ర గల కాకతీయుల నాటి మట్టికోట శివాలయాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. కూల్చివేతకు గురైన ఆలయ ప్రాంగణంలో స్థానికులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శివాలయ సందర్శన అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలనలో బడులు ఆగమే కాదు.. ఏకంగా గుడుల విధ్వంసం కూడా జరుగుతోంది. ఆనాడు కేసీఆర్ మన ఊరు–మన బడి పెడితే రేవంత్ రెడ్డి దాన్ని అర్థాంతరంగా నిలిపేశారు. రేవంత్ రెడ్డి పుణ్యమా అని ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది.దేవుళ్ల మీద ఒట్లు పెట్టి వంద శాతం రుణమాఫీ చేయకుండా మాట తప్పిన భారతదేశ తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆయనకు దేవుడంటే భయం లేదు, భక్తీ లేదు. కేసీఆర్ యాదాద్రి లాంటి మహా పుణ్యక్షేత్రాలను నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం హైడ్రా పేరుతో పేదల ఇండ్లు, మసీదులు, చర్చిలు, ఇప్పుడు ఏకంగా గుడులు కూలగొడుతున్నాడు. విశాఖ పీఠం కూలుస్తా అని మొన్న అధికారులను పంపాడు.సీఎం అయిన కొత్తలో సెక్రటేరియట్ కు పోతే లంక బిందెలు దొరుకుతాయనుకున్నా అని రేవంత్ రెడ్డి అన్నాడని గుర్తు చేశారు. ఆయన అనుయాయులతో కలిసి నిజాం భవనాల చుట్టూ గుప్త నిధుల కోసం బాగానే వెతికాడు. అక్కడ దొరకకపోయే సరికి ఇప్పుడు కాకతీయుల గుడుల మీద పడ్డాడు. అశోక్ నగర్ లో కాకతీయ గణపతి దేవుడు నిర్మించిన 800 ఏళ్ల నాటి అద్భుతమైన శివాలయాన్ని ఉద్దేశపూర్వకంగా కూల్చేశారు. ఆలయ రక్షణ కోసం ఉన్న అతిపెద్ద మట్టి ఆనకట్టను తొలుచుకుంటూ వెళ్లి మరీ గర్భగుడిని ధ్వంసం చేశారు. రాత్రి 12 నుంచి 1 గంట మధ్య, చీకట్లో గర్భగుడి కింద ఏకంగా 24 అడుగుల లోతు భారీ గుంత తవ్వారు. స్కూల్ కట్టే పనైతే పగలు చేయొచ్చు కదా? అర్ధరాత్రి ఎందుకు తవ్వారు? గుప్త నిధుల వేటలో రేవంత్ రెడ్డి డైరెక్షన్ లోనే ఈ కుట్ర జరిగింది. ఇది గుప్త నిధుల కోసం జరిగిన తవ్వకమే అని పురావస్తు శాఖ జిల్లా అధికారి బుజ్జి ఈ నెల 7వ తేదీన కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆర్కియాలజీ అధికారి కంప్లైంట్ ఇచ్చినా ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ కాలేదు, మిషనరీ సీజ్ చేయలేదు, ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. అంటే దీని వెనుక రాష్ట్ర ప్రభుత్వ పెద్దల హస్తం ఉందన్నది స్పష్టం.బీఆర్ఎస్ హయాంలో ధరణిలో ఇది దేవాలయ భూమి గా ఉంటే.. కాంగ్రెస్ రాగానే భూభారతిలో రాత్రికి రాత్రే ప్రభుత్వ భూమిగా ఎట్లా మారింది? స్కూల్ కట్టడానికి చుట్టూ కావలసినంత స్థలం ఉంది. అసలు ఈ నియోజకవర్గంలో వేరే చోట జీవో వచ్చిన స్కూల్ ను ఇక్కడికి ఎందుకు మార్చారు.గుడి ఉన్నకాడ బడి కట్టొచ్చు, కానీ పోయిపోయి గుడినే కూలగొట్టడం ఎందుకు.

పురావస్తు శాఖ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బాధ్యులను అరెస్ట్ చేసి మిషనరీని సీజ్ చేయాలి. యుద్ధప్రాతిపదికన ఈ చారిత్రక శివాలయాన్ని పునరుద్ధరించాలి. 1958 చట్టం ప్రకారం వందేళ్లు దాటిన కట్టడాలు ఆర్కియాలజీ పరిధిలోకి వస్తాయి కాబట్టి, ఈ స్థలాన్ని తక్షణమే పురావస్తు శాఖకు అప్పగించాలి.అర్ధరాత్రి తవ్వకాల్లో బయటపడ్డ గుప్త నిధులు, లంక బిందెలు ఏ ప్రభుత్వ పెద్దల ఇళ్లకు పోయాయో సమగ్ర విచారణ జరగాలి.సీవీసీకి, విజిలెన్స్ కు సైతం ఫిర్యాదు చేస్తాం. విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి స్కూళ్ల టెండర్లలో భారీ కుంభకోణానికి పాల్పడ్డారు. రాష్ట్రంలో 76 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు పిలిస్తే.. అన్నీ 4.86%, 4.96%, 4.99% ఎక్సెస్ కే ఇచ్చారు.ఒక్క టెండర్ కూడా మైనస్ కు పోకుండా అన్నీ ఎక్సెస్ కే ఎట్లా పోయాయి.

ఈ స్కూళ్ల టెండర్లలో ఏకంగా 494 కోట్ల ఒక లక్ష రూపాయల ఎక్సెస్ అమౌంట్ ద్వారా ప్రజాధనం లూటీ అయ్యింది.

నర్సంపేట ప్యాకేజ్-8 కింద 136 కోట్లకు టెండర్ ఉంటే అది 142 కోట్లకు (4.86% ఎక్సెస్) ఇచ్చారు. తమకు అనుకూలంగా ఉండేందుకు ఒక రిటైర్డ్ అధికారిని చీఫ్ ఇంజనీర్ గా పెట్టుకుని ఈ 500 కోట్ల దోపిడీకి తెరతీశారు.కాంట్రాక్టర్లు నా మనుషులైతే టెండర్లు రద్దు చేయి.టెండర్లు దక్కించుకున్న వాళ్లు హరీశ్ రావు మనుషులే అని రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నాడు. వాళ్లు నా మనుషులే అయితే వెంటనే ఆ టెండర్లను రద్దు చేయి..నేనే కదా రద్దు చేయమని డిమాండ్ చేస్తున్నది.మొన్న హెచ్ ఎఎం రోడ్ల పేరుతో ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల్లో 25 శాతం ఎక్సెస్ తో జరిగిన 5000 కోట్ల కుంభకోణాన్ని అసెంబ్లీలో బయటపెట్టి పోరాడింది నేనే.అవి నీ మనుషులా? నా మనుషులా? అన్నది కాదు. అది రాష్ట్ర ప్రజల చెమట చుక్కల ఆదాయం. బీఆర్ఎస్ హయాంలో ఎన్నడూ 5% కి మించి ఎక్సెస్ టెండర్లు ఇవ్వలేదు. మొబిలైజేషన్ అడ్వాన్స్ రద్దు చేసి, వెంటనే ఈ ప్రజాధనం లూటీని ఆపాలి. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు , సోసైటీ పర్సన్ ఇంఛార్జీ చైర్మన్ గుగులోత్ రామస్వామి , మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,బత్తిని శ్రీని వాస్ గౌడ్ ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాద్రాజు వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్, నాజీతండా సర్పంచ్ బాలకిషన్ , సర్పంచ్ కూస విమల లింగమూర్తి, నాయకులు యాదగిరిరావు, శ్రీనివాస్, సంపత్, రాజు, తిరుపతిరెడ్డి, వెంకన్న, బాలునాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో పెమ్మసాని భేటీ.. ఏపీ ప్రాజెక్టులపై చర్చ

**ఢిల్లీ, మే 11 :** కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈరోజు(సోమవారం) ఢిల్లీలో పర్యటించారు. తన పర్యటనలో భాగంగా కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. గుంటూరు – విజయవాడ జాతీయ రహదారి సమన్వయం చేస్తూ కాజా టోల్‌గేట్ సమీపాన నిర్మించిన వెస్ట్ బైపాస్ వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.విజయవాడ వెస్ట్ బైపాస్ చీఎ – 16తో కలిసే చిన్నకాకాని జంక్షన్ వద్ద ప్రస్తుతం గ్రేడ్ సెపరేటెడ్ ఇంటర్‌చేంజ్ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని పెమ్మసాని వివరించారు. విజయవాడ వైపు వెళ్లే వాహనాలు హైల్యాండ్ ఫ్లైఓవర్ కింద ఉన్న రెండు లైన్ల సర్వీస్ రోడ్, యూటర్న్ ద్వారా వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోవడం, లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.అశ్విని వైష్ణవ్‌తో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ..రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో తెలుగుదేశం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. పల్నాడు అభివృద్ధికి సంబంధించి కీలక రైల్వే ప్రాజెక్టులపై మాట్లాడారు. పిడుగురాళ్ల – సావల్యపురం నుంచి రామాయపట్నం పోర్టుకు రైల్వేలైన్ నిర్మించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రామాయపట్నం పోర్టు కనెక్టివిటీతో పల్నాడులో పారిశ్రామిక, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. నడికుడి లేదా పిడుగురాళ్ల స్టేషన్లలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాద్ – తిరుపతి) నిలపాలని విజ్ఞపి చేశారు.లింగంపల్లి – విజయవాడ ఎక్స్‌ప్రెస్ (12796) హాల్టింగ్ కోసం కేంద్రమంత్రికి ఎంపీ వినతిపత్రం అందజేశారు. విజయవాడ – బెంగళూరు మధ్య కొత్తగా వందేభారత్ కోరారు.



# ప్రభుత్వ సచివాలయాల్లో చోరీ.. ఇంజినీరింగ్ విద్యార్థి అరెస్ట్



**చిత్తూరు, మే 11:** ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై చోరీలకు పాల్పడుతున్న ఇంజినీరింగ్ విద్యార్థి మహేశ్ బాబును చిత్తూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వ సచివాలయాల్లో చోరీలు చేసిన మహేశ్ నుంచి 30 ప్రింటర్లు, 3 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.8,10,400 లక్షలుగా ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. మహేశ్‌పై చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలలో 18 కేసులు నమోదు అయ్యాయి. ఎస్.ఆర్ పురం మండలం కన్యాకాపురం గ్రామానికి చెందిన మహేశ్.. ఆన్‌లైన్ బెట్టింగ్, విలాసవంతమైన జీవనానికి అలవాటుపడినట్లు పోలీసులు తెలిపారు. ఈజీగా డబ్బును సంపాదించడం కోసం దొంగతనాన్ని వృత్తిగా ఎంచుకున్నట్లు చెప్పారు.నిందితుడు ఇంజినీరింగ్ విద్యార్థి అయినప్పటికీ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసైనట్లు పోలీసులు చెప్పారు. సులభంగా డబ్బు సంపాదించేందుకు ప్రభుత్వ కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను దొంగిలిస్తూ చోరీలకు పాల్ప డుతు న్నట్లు పోలీసులు తెలిపారు. మహేశ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

# లక్ష సీసీటీవీ కెమెరాల టార్గెట్.. 70 శాతం సక్సెస్: హోం మంత్రి అనిత



**కృష్ణా, మే 11:** ఉంగుటూరు మండలం ఆత్కూరులో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ... ఏపీలో గన్నవరం నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. కోటి నలభై లక్షల రూపాయలతో ఆత్కూర్ పోలీస్ స్టేషన్‌ను నిర్మించినట్లు తెలిపారు. ఇంతకు ముందు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల ంటే పెచ్చులు ఊడి మీద పడే పరిస్థితి ఉండేదన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళుతున్నారని చెప్పారు. లక్ష సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ టార్గెట్ పెట్టుకొని 70 శాతం సక్సెస్ అయ్యామన్నారు. ఏదైనా నేరం జరిగిందంటే 24 గంటల్లోనే పోలీసులు కేసును ఛేదిస్తున్నారని హోం మంత్రి అనిత తెలిపారు.

ఆత్కూరు గ్రామంలో సీసీ రోడ్లను మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు పాల్గొన్నారు. అలాగే ఆత్కూర్ పోలీస్ స్టేషన్‌ను మంత్రులు, ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. స్టేషన్‌లో హోంమంత్రి జ్యోతి ప్రజ్వలన చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పాల్గొన్నారు.


# ఏపీని కరవు రహితంగా మార్చడంలో పోలవరం కీలకం: మంత్రి నిమ్మల రామానాయుడు

**న్యూఢిల్లీ, మే 11:** పోలవరం ప్రాజెక్ట్ 2027 జూన్ నాటికి పూర్తవుతుందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఈ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయనున్నారని వెల్లడించారు. సోమవారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. గంటపాటు సాగిన సమావేశంలో పోలవరం ప్రాజెక్ట్ సహా రాష్ట్రంలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంపై మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. పీపీఏ, సీడబ్ల్యూసీ నిర్దేశించిన గడువు ప్రకారం 2027 నాటికి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేసినట్లు చెప్పారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలవరం కీలకమని మంత్రి తెలిపారు. వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్ట్‌ను ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు. పోలవరం సివిల్ వర్క్స్, ఆర్ అండ్ ఆర్ అంశాలను కేంద్ర మంత్రికి వివరించామన్నారు. తొలి దశలో 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలు పూర్తి చేయడంలో కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి కోరారన్నారు. గత ఏప్రిల్ నాటికి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు.తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, వైసీపీ పాలనలో వాటిని పట్టించుకోలేదని మంత్రి ఆరోపించారు. గత ఏడాది 19వ గేటు కొట్టుకుపోయిందని.. కొత్త గేట్ల ప్రారంభోత్సవంపై కేంద్ర మంత్రితో చర్చించామని వెల్లడించారు. గోదావరి కావేరి అనుసంధానం చేసుకుంటే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి తెలిపారు. గోదావరి కావేరి ఏ విధంగా ఇంటర్ లింకింగ్ చేయాలన్న దానిపైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గోదావరిలో ప్రతి సంవత్సరం సుమారు 3000 టీఎంసీల వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తోందన్నారు.



ఈ మిగులు జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా తెలుగు రాష్ట్రాలకు లాభం చేకూరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చెబుతున్నారని తెలిపారు.భూగర్భ జలాలను పెంపొందించేందుకు కార్యాచరణ చేపట్టామని రామానాయుడు తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కలెక్టర్లతో గ్రౌండ్ వాటర్ సమస్యలపై సమీక్ష నిర్వహించారన్నారు. దేశంలో ప్రయోగాత్మకంగా ఎంసీఏడీ మోడల్ సిస్టమ్‌ను విజయ నగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు నిర్మాణంపై సుప్రీం కోర్టులో స్టే ఆర్డర్ ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి అభ్యంతరాలపై చర్చిరామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# శాంతిభద్రతలపైనే సీఎం చంద్రబాబు దృష్టి: హోం మంత్రి అనిత



**కృష్ణా జిల్లా, మే 11:** గత ఐదేళ్లు వైసీపీ హయాంలో పోలీసులను నడిరోడ్డుపై నిలబెట్టారని హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. సోమవారం పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో ఏర్పాటు చేసిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని హోంమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు శాంతిభద్రతలపై దృష్టి సారించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 6000 మంది పోలీసులను భర్తీ చేశారన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గించడంలో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని చెబుతూ.. ఎస్పీ, ఐజీని హోం మంత్రి అభినందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందిని అనిత అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్ పాల్గొన్నారు.

# సోమనాథ్ స్ఫూర్తితో కైలాసగిరి అభివృద్ధి: పి.వి.ఎన్.మాధవ్

**విశాఖపట్నం, మే 11:** విశాఖలోని కైలాసగిరిపై త్రిశూలాన్ని ఏర్పాటు చేయడం ఒక శుభ పరిణామమని అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. నగరంలోని కైలాసగిరి వేదికగా జరిగిన 'స్వాభిమాన్ పర్వ' కార్యక్రమం ఆధ్యాత్మికత, జాతీయ భద్రత అంశాల కలయికగా సాగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పి.వి.ఎన్ మాధవ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొని, దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిణామాలు, సాంస్కృతిక పునరుజ్జీవనంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ.. 'సింహాచలం క్షేత్రంలో భాగమైన కైలాసగిరిని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే క్రమంలో ఎవీ=ణూా చేపట్టిన త్రిశూల్ ప్రాజెక్ట్ అభినందనీయం. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ స్వాభిమాన్ జాగరణ కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, దేశ రక్షణ అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. గత పన్నెండేళ్ల కాలంలో పఠాన్‌కోట్ మినహా దేశంలో పెద్దగా ఉగ్రవాద ఘటనలు చోటుచేసుకోకపోవడం.. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో అంతర్గత భద్రత ఎంత పటిష్టంగా ఉందో నిరూపిస్తోంది. ముఖ్యంగా 'ఆపరేషన్ కగార్' ద్వారా దేశవ్యాప్తంగా తీవ్రవాద ఏరివేత ప్రక్రియ వేగవంతంగా సాగు తోంది. ఎన్డీయే హయాంలో దేశ సరిహద్దులు మరింత సురక్షితంగా అన్నారు.



# వంట గ్యాస్ సరఫరా పై కస్టమర్లకు ఆయిల్ కంపెనీల బిగ్ అలర్ట్..

**హైదరాబాద్ :**వంట గ్యాస్ సరఫరా సమస్యలు పూర్తిగా తొలిగి పోలేదు. కమర్షియల్ ధరలు భారీగా పెంచిన ఆయల్ కంపెనీలు.. డొమెస్టిక్ వినియోగ సిలిండర్ల ధరల పెంపుపైనా కసరత్తు చేస్తున్నాయి. ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు అందించాయి. కేంద్రం ఆమో దిస్తే పెంపు కోసం సిద్ధంగా ఉన్నాయి. ఇదే సమయంలో వంట గ్యాస్ కొరత ను కొందరు సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో.. ఆయిల్ కంపెనీలు వినియో గదా రులకు బిగ్ అలర్ట్ జారీ చేసాయి. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి. వంట గ్యాస్ సరఫరా పేరుతో కొందరు వినియో గదారులకు మోసాల బారిన పడుత ున్నారు. వంట గ్యాస్ కొరత గతం కంటే మెరుగైనా.. పూర్తిగా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో.. కొందరు దీనిని సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభు త్వ రంగ చమురు సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. హిందుస్థాన్ పెట్రోలియం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ భారత్ పెట్రోలియం వంటి కంపెనీలు వినియోగదారులను అప్రమత్తం చేశాయి. గ్యాస్ సిలిండర్ డెలివరీ పేరుతో నకిలీ ఎస్ఎమ్ఎస్‌లు, వాట్సాప్ సందేశాలు పంపిస్తూ కేటుగాళ్లు కస్టమర్ల నుంచి ఓటీపీ, డీఏసీ(డెలివరీ అథంటికేషన్ కోడ్)ల ద్వారా సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వివరించాయి. ఇటీవలి కాలంలో.. సైబర్ నేరగాళ్లు గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులుగా పరిచ యం చేసుకుంటూ కస్టమర్లకు ఫోన్ చేస్తున్నారు.వినియోగదారులకు సూచనలు వినియోగదారులను.. 'కేవైసీ అప్డేట్ చేయాలి, ఆధార్ లింక్ చేయాలి.. లేదంటే కనెక్షన్ నిలిపివేస్తాం' లాంటి మాటలతో ఓటీపీలు అడుగుతున్నట్లు తెలుస్తోంది. కొంద రికి అఫీషియల్ ఎల్‌పీజీ డెలివరీ మెసేజ్లలాగే ఫేక్ సందేశాలు పంపి, అందులోని కోడ్‌ను చెప్పాలని అడుగుతున్నారని చమురు సంస్థలు తెలిపాయి. అధికారిక డెలివరీ మెసేజ్‌లు ఎల్లప్పుడూ ఆయా కంపెనీల గుర్తింపు పేరుతోనే వస్తాయని వెల్లడించాయి. అందులో 4 అంకెల ఓటీపీ మాత్రమే ఉంటుందని పేర్కొన్నాయి. ఆ కోడ్ కేవలం సిలిండర్ డెలివరీ సమయంలో సంబంధిత సిబ్బందికే చెప్పాలని స్పష్టం చేశాయి. ఫోన్ కాల్స్, వాట్సాప్ లేదా ఇతర అనుమానాస్పద లింక్‌ల ద్వారా ఎవరు ఓటీపీ అడిగినా స్పందించొద్దని సూచించాయి. అయితే.. ఆయా వినియోగదారులు అధికారిక యాప్, వెబ్‌సైట్‌ల ద్వారానే గ్యాస్ బుకింగ్, కేవైసీ అప్డేట్ చేయాలని సూచిస్తున్నారు. వ్యక్తిగత మొబైల్ నంబర్ల నుంచి వచ్చే వాట్సాప్ సందే శాలు, అనుమానాస్పద లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఒకవేళ ఈ తరహా మోసాలకు గురైనట్టయితే.. వెంటనే 1930 చేయాలన్నారు.




# అమరావతిలో పుంగోల్ తరహా ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్: లోకేశ్




**సింగపూర్/అమరావతి, మే 11:** సింగపూర్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. సింగపూర్‌లో జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరావతిలో పుంగోల్ తరహా ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. భారతదేశంలోనే మోడల్ టౌన్‌షిప్‌గా నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సింగపూర్ తరహా గ్లోబల్ మైస్(మీటింగ్స్, ఇన్సెన్టీవ్స్, కాన్ఫరెన్సెస్ అండ్ ఎగ్జిబిషన్స్) ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నట్లు వెల్లడించారు. ఆగ్నే యాసియా, తూర్పు ఆసియా దేశాలతో సులభతర వాణిజ్యం కోసం ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. ఆర్టీజీఎస్‌లో సింగపూర్ అనుభవాన్ని పూర్తిగా ఉపయోగించుకోనున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. సింగపూర్‌లో ఘన స్వాగతం. .సింగపూర్ చేరుకున్న మంత్రి నారా లోకేశ్‌కు ప్రవాసాంధ్రులు స్వాగతం పలికారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీని రాష్ట్రానికి తీసుకురావడంపై మంత్రికి ప్రవాసాంధ్రులు ధన్యవాదాలు తెలిపారు. ప్రవాసాంధ్రులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ.. 'మీరంతా రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి. మీరు పనిచేస్తున్న కంపెనీల్లో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి, వస్తున్న తెలిపారు.

# మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ

**నెల్లూరు, మే 11:** ఈనెల13న ప్రారంభమయ్యే పార్టీ మహానాడుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం జరగనున్న కిసాన్ సేజ్ ప్రాంతాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పరిశీలించారు. సభాప్రాంగణం, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేశారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడులో కీలక తీర్మానాలు చేస్తారని మంత్రి నారాయణ తెలిపారు.'మహానాడు సుపరిపాలనకు దోహదపడే విధంగా నిర్వహించాలి. తొలి రెండు రోజులు పార్టీ డెలిగేట్స్‌తో, మూడో రోజు బహిరంగ సభగా జరగనుంది. బహిరంగ సభకు 7 లక్షల మందికి పైగా ప్రజలు రాబోతారని అంచనా. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. కమిటీల ప్రతినిధుల సమావేశంలో బాధ్యతలపై దిశా నిర్దేశం చేస్తాం. మహానాడును చరిత్రలో నిలిచేలా నిర్వహిస్తాం' అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ..'సభా ప్రాంగణం, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించాం. మహానాడుకు సుమారు 6 వేల బస్సులు రావచ్చని అంచనా. పోలీసులు భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. తెలుగు ప్రజల పండగ అయిన మహానాడును నిర్వహించే తొలి అవకాశం నెల్లూరు జిల్లాకు దక్కింది' అన్నారు. 'రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలంతా 13న మహానాడు ప్రాంగణానికి రానున్నారు. కమిటీల బాధ్యతలపై నిర్ణయాలు తీసుకుంటారు. కార్యకర్తలు ఈ మహానాడును ఇంటి కార్యక్రమంలా తెలిపారు.



# కర్నూలు రైతు బజార్‌కు కొత్త కళ.. రూ. 6 కోట్లతో విస్తరణ పనుల ప్రారంభం

**కర్నూలు, మే 11:** కర్నూలు నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. నగరంలోని సి.క్యాంపు రైతు బజార్ విస్తరణ పనులకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ భూమిపూజ చేశారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేరుస్తూ.. సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో ఈ విస్తరణ పనులను చేప ట్టారు.ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ..'రైతులకు, వినియోగదారులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. సి.క్యాంపు రైతు బజార్‌లో ప్రస్తుతం ఉన్న రద్దీని దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక సౌకర్యాలతో దీనిని విస్తరిస్తున్నాం. ఈ పనులను వచ్చే తొమ్మిది నెలల కాలపరిమితిలోగా పూర్తి చేస్తాం. ఇందుకోసం అధికారులకు దిశానిర్దేశం చేశాం.



## బండి సంజయ్ గారూ.. మీ ధర్మం ఏమైంది? : ఎమ్మెల్సీ రవీందర్‌రావు సూటి ప్రశ్న



హైదరాబాద్ : బాలికపై లైంగికదాడి కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌ను పోలీసులు ఇంకా ఎందుకు అరెస్టు చేయడం లేదని శాసన మండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిరోజూ దేశం కోసం, ధర్మం కోసం పోరాడుతున్నానని చెప్పే కేంద్రమంత్రి, తన కుమారుడు అఘాయిత్యం చేస్తే ఏమీ జరగలేదని వెనకేసుకురావడం దారుణమన్నారు. పైగా ఇంత జరిగాక కూడా ఆయన ఏమీ ఎరుగనట్లు ప్రధాని సభలో పాల్గొనడం సిగ్గుచేటన్నారు. 'బేటీ బచావో' అంటూ నినాదాలిస్తూ నీతి వాక్యాలు పలికే బీజేపీ నేతలు, తమ కేంద్రమంత్రి ఒక మైనర్ ఆడపిల్ల పట్ల చేస్తున్న కుట్రలను ఖండించాలన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాష్ట్ర హోం శాఖను నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ కుమ్మక్కై ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ రవీందర్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో ఒక బాలికకు అన్యాయం జరిగితే న్యాయం చేయలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తాయని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయించాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని, ఈ ఘటనపై న్యాయం కోసం ఉద్యమించి, దేశవ్యాప్తంగా అన్నిపక్షాల మద్దతు కూడగడుతుందని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు హెచ్చరించారు.

# యావన్ హత్య కేసులో కీలక విషయాలు వెల్లడించిన సికింద్రాబాద్ డీసీపీ

హైదరాబాద్, మే 10: సికింద్రాబాద్ చిలకలగూడ ప్రాంతంలో రెండు రోజుల క్రితం యావన్ అనే యువకుడు హత్యకు గురైన సంగతి తెలిసిందే. యావన్ తన స్నేహితులతో కలిసి చిలకలగూడలో ఓ ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడి కత్తులతో దాడి చేశారు. తల, గొంతు, శరీరభాగాల్లో తీవ్రమైన కత్తిపోట్లు కావడంతో యావన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు. తాజాగా యావన్ హత్యకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితా మూర్తి వెల్లడించారు.

'ఈనెల 7వ తేదీన చిలకలగూడ పీఎస్ ప్రాంతంలో జరిగిన యావన్ హత్య కేసులో 10 మంది నిందితులను అరెస్ట్ చేశాము. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టాం. కేసు విచారణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేశాం. ఈ కేసులో సాయి కిరణ్ మొదటి నిందితుడు. అతడే యావన్ హత్యకు ప్లాన్ చేశాడు. అరెస్టైన వారిలో యువతి తండ్రి నరసింహ యాదవ్, బాబాయ్‌లు మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ ఉన్నారు. వీరితో పాటు అమ్మాయి బ్రదర్ పరమేష్ , అలానే ఓ మైనర్ కూడా ఉన్నాడు' అని డీసీపీ రక్షితా మూర్తి తెలిపారు. 'పక్కా ప్లాన్ చేసి.. యావన్‌ను హత్య చేశారు. హత్యకు నాలుగు రోజుల ముందు నుంచే యావన్‌ను చంపేందుకు ప్లాన్



చేశారు. మేడిబావి ప్రాంతానికి వస్తే యావన్‌ను హత్య చేయడానికి ప్లాన్ చేసుకున్నారు. 7వ తేదీన యావన్ తన స్నేహితుడైన సుబ్బు ఇంటికి వద్దకు వచ్చాడు. అదే సమయంలో గ్యాంగ్ వచ్చి యావన్‌తో గొడవ పడ్డారు. ఆ సమయంలో ఒకరు కత్తితో యావన్‌ను పొడిచారు. అనంతరం మిగిలిన నిందితులు కూడా యావన్‌ను కత్తితో పొడిచారు. తీవ్రంగా గాయపడి యావన్‌ను స్నేహితులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు చెప్పారు' అని డీసీపీ వెల్లడించారు. 'యావన్‌కు ఒక యువతితో స్కూల్ డేస్ నుంచి పరిచయం ఉంది. గత రెండేళ్లుగా ఇద్దరు ప్రేమలో ఉన్నారు. వారి ప్రేమ విషయం యువతి తల్లిదండ్రులకు నచ్చలేదు. దీంతో అతన్ని హెచ్చరించారు. అయినా యావన్ అలానే అమ్మాయితో ప్రేమ కొనసాగించాడు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు ద్విచక్ర వాహనం మొబైల్ ఫోన్లు సీజ్ చేశాం. నిందితులకు డ్రగ్స్ టెస్టులు నిర్వహించాం. అందులో రాహుల్, శివలకు గంజాయి పాజిటివ్ వచ్చింది' అని తెలిపారు.

# మహబూబాబాద్ జిల్లాలో మక్క రైతుల ఆగ్రహం..కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యంపై రాస్తారోకో

తొర్రూరు : మహబూబాబాద్ జిల్లాలో మొక్కజొన్న పండించిన రైతులకు కష్టాలు మొదల య్యాయి. సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, కాంటా వేయడంలో జాప్యం వంటి కారణాలతో జిల్లాలోని మార్కెట్ యార్డులు మొక్కజొన్నలతో నిండిపోయాయి. గన్ని బ్యాగులు, లారీల కొరత తీవ్రంగా ఉండటంతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో మార్కెట్ యార్డులన్నీ మక్క బస్తాలతో కిక్కిరిసిపోయి, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



తొర్రూరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పరిస్థితి మరింత దారుణంగా మారింది. కాంటా వేసిన మొక్కజొన్నను పూర్తిస్థాయిలో తరలించకపో వడంతో రైతులు రోజులు తరబడి అక్కడే ఉండాల్సి వస్తోంది. సుమారు 5000 బస్తాల మక్క నిల్వ ఉండగా, లారీల కొరత కారణంగా వాటిని తరలించలేక పోతున్నామని అధికారులు స్వయంగా చెబుతున్నారు. అలాగే సుమారు 25 వేల గన్ని బ్యాగులు అవసరం ఉండగా, కేవలం 5000 బ్యాగులు మాత్రమే సరఫరా చేసినట్లు సమాచారం. ఈ పరిస్థితులపై ఆగ్రహం చెందిన రైతులు సోమవారం మహబూబాబాద్ ప్రధాన రహదారిపై మొద్దులు అడ్డంగా పెట్టి రాస్తారోకో చేపట్టారు. దీంతో రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. సమాచారం అందు కున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని రైతులను శాంతింపజేయడానికి ప్రయత్నించినప్పటికీ, రైతులు వెనక్కి తగ్గకుండా అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నెల రోజులుగా మార్కెట్లో పోసిన మక్కను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంటా వేసిన బస్తాలను లారీల్లో ఎక్కించే వరకు రైతులే కాపలా కాస్తూ, తమ ఇళ్ల నుంచి భోజనం తెచ్చుకుని మార్కెట్ యార్డుల వద్దే రోజులు గడపాల్సి వస్తోందని వాపోతున్నారు.

## బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నిరసన


నాగర్‌కర్నూల్ : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. వెంటనే అతడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాష్ట్ర హోమ్ శాఖను దగ్గర పెట్టుకున్న రేవంత్ రెడ్డి కుమ్మక్కై కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. మైనర్ బాలికకు న్యాయం చేయకుండా, బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక



న్యాయమా అని ప్రశ్నించారు.

జరిగిన ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ పదవికి రాజీనామా చేయాలని, రేవంత్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## ఈనెల 13న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



హైదరాబాద్ : రాష్ట్రంలో ఈనెల 13న నిర్వహించనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ,ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ , నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ ఉద్యానవన , వెటర్నరీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికి ఉదయం 11 గంటల నుంఇ మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 56,494 మంది విద్యార్థులు, 49,945 మంది విద్యార్థినులు పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 293 పరీక్ష కేంద్రాను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు పరీక్ష సమయానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు సూచించారు.

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి.. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్

హైదరాబాద్ :కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌ను అరెస్టు చేయకుండా పోలీసులు తాత్సారం చేస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మండపడ్డారు. మైనర్ బాలిక అని తెలిసి కూడా బండి సంజయ్ కుమారుడు అత్యాచారానికి ఒడిగట్టాడని తెలిపారు. బీజేపీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన భగీరథ్‌ను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని.. బాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. హైదరాబాద్ చిలుకానగర్‌లో బండారి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్, రేవంత్ రెడ్డి కుమ్మక్కై డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మైనర్ బాలికకు న్యాయం చేయకుండా, బండి కుమారుడిని కాపాడేందుకు యత్నిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం.. పెద్దలకు ఒక న్యాయమా అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోక్సో కేసులో బండి సంజయ్‌కు సహకరిస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆరోపించారు. బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనా అరెస్టు చేయడం లేదని



మండిపడ్డారు. బాలికపై హనీట్రాప్, వసూళ్ల కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ప్రధాని మోదీ బేటీ బచావో కేవలం నినాదానికే పరిమితమా అని నిలదీశారు. బండి సంజయ్ కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని స్పష్టం చేశారు.

# బండి భగీరథ్‌ను అరెస్టు చేయకుండా కాలయాపన ఎందుకు చేస్తున్నారు.. నిలదీసిన కేపీ వివేకానంద

హైదరాబాద్ : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఇంకా ఎందుకు అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రశ్నించారు. హైదరాబాద్ జగద్గిరిగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాష్ట్ర హోం శాఖను దగ్గర పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కై ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం బాధిత కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్ బాలికకు న్యాయం చేయకుండా, బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని కేపీ వివేకానంద ప్రశ్నించారు. రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా అని నిలదీశారు. మైనర్ బాలికకు న్యాయం చేయని వాళ్లు ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. తన కొడుకు అకృత్యానికి బాధ్యత వహించి బండి సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సీరియస్‌గా తీసుకుని బాధితులకు న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని హెచ్చరించారు.




## ధాన్యం కొనుగోళ్లలో దోపిడీని అరికట్టాలి : మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్ : ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా చేపట్టాలని, తరుగు దోపిడీని అరికట్టాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం రైతులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై కలెక్టర్‌కు, మంత్రులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. దొడ్డు రకం ధాన్యానికి గ్రేడ్ వన్ ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కల్లాల్లో ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరన్న తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ హౌస్ అరెస్టు



హైదరాబాద్ :బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఇవాళ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న విద్యా వారోత్సవాల కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో గెల్లు శ్రీనివాస్‌ను ముందస్తుగా అరెస్టు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కొంతకాలంగా బీఆర్ఎస్వీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్వీ నాయకులు ధర్నా చేస్తారనే భయంతో ఆయన్ను ఇంట్లోనే నిర్బంధించారు. రాష్ట్రంలో విద్యాశాఖను సీఎం రేవంత్ రెడ్డి భ్రష్టు పట్టించాడని గెల్లు శ్రీనివాస్ మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో విద్యాశాఖకు చేసింది శూన్యమని విమర్శించారు. పోలీసులు స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ టెంట్‌ను తొలగించిన పోలీసులు..అశోక్ నగర్‌లో ఉద్రిక్తత

వరంగల్ : వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం అశోక్ నగర్‌లో శాసనసభ విపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటన నేపథ్యంలో ఉద్రిక్తత నెలకొంది. అశోక్ నగర్ గ్రామంలోని కాకతీయ చారిత్రక కట్టడం మట్టి కోట శివాలయాన్ని విధ్వంసం చేసిన ప్రాంతాన్ని హరీశ్ రావు పరిశీలించేందుకు వస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్నే తలకూల్చివేత స్థలంలో ఏర్పాటు చేసిన టెంట్‌ను పోలీసులు తొలగించారు. ఈ సందర్భంగా పోలీసులతో టెంట్ ఎందుకు తొలగించారని గులాబీ శ్రేణుల వాదనకు దిగడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

కాగా, అశోక్‌నగర్‌లో రాష్ట్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న కోటకట్టగా స్థానికులు పిలిచే మట్టికోట శిథిలాల మధ్య ఉన్న కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయాన్ని మం గళ వారం ధ్వంసం చేసి కుప్పపోశారు. అశోక్ నగర్‌లో సైనిక్‌స్కూల్‌ను ఆనుకొని ఉన్న స్థలం లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నిర్మించాలని సానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పట్టుబ ట్టారు. దీంతో అధికారులు సైనిక్‌స్కూల్ సు విశాల స్థలంలోని 30 ఎకరాల స్థలాన్ని ఇంటెగ్రేటెడ్ స్కూల్‌కు కేటాయించారు. ఆ స్థలంలో నే 800 ఏండ్ల క్రితం కాకతీయులు నిర్మించిన శివాలయం ఉన్నది.దాని చుట్టూ మట్టికోట ఉన్నది. అది కేవలం శివాలయమే కాకుండా కాకతీయ చరిత్ర, వారసత్వ సంపదకు నెలవైన



శిల్పరీతులు, ఘనమైన వారసత్వానికి ప్రతీకగా ప్రతాపరుద్రుడు వేయించిన శాసనం (చరిత్రకారులు దీన్ని అశోక్‌నగర్ శాసనంగా రికార్డు చేశారు) ఉన్నది. చుట్టూ మట్టికోట.. దాని మధ్య ఆలయం.. దీన్ని పునరుద్ధరిస్తే పాఖాల (చెరువు)కు వచ్చే పర్యాటకులు అశోక్‌నగర్‌కు వస్తారని స్థానికులు, చరిత్రకారులు, పురావస్తు శాఖ భావించింది. ఇంటగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసమని జేసీబీ, బుల్డోజర్లు దిగాయి.


# చీపురు కట్ట

ఇంట్లో ఓ మూలన..
మౌనంగా నిలబడి..
తనను చులకనగా చూసినా..
చెత్తను చూసి నిద్ర లేచి..
మహిళ చేతిలోకి చేరి..
ఒళ్లు వంచి పడగవిప్పి..
చెత్త చెదారాన్ని తోసేస్తూ..
తన తనువు అరిగినా..
తాను కుచించుకుపోయినా..
ఇంటి పరిసరాల శుభ్రతే..
ఏకైక లక్ష్యంగా చేసుకొని..
కుటుంబ సంక్షేమం కోరే..
గృహ ఆరోగ్య ప్రదాత..
చీపురు ఎంత త్యాగశీలో కదా !

పైకప్పును ధగధగ లాడించే..
చీపురు బహుముఖ ప్రజ్ఞాశాలి
శుచి శుభ్రతతో పాటు..
చీపురు కట్టను తిరగేస్తే..
క్రిమి కీటకాల్ని నాశనం చేసే..
పదునైన ఆయుధం అవుతుంది
దేహ శుద్ధి చేసే పనిముట్టు..
మెదడులో దాగిన చెత్తను..
తొలగించేది ధైర్యశాలి చీపురు
తెలిసి తప్పు చేసినోడి..
వీపు సాఫ్ చేసే సాధనం
అది వాడందే పూట గడవదు
చీపురు లేని ఇళ్లు ఉండదు !

మధుపాళీ

## ప్రగడవరం గ్రామంలో చింతలపూడి ఎమ్మెల్యే రోజా కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.



**ఏలూరు** :ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో, తెలుగుదేశం పార్టీ స్థాపకులు అన్న ఎన్టీఆర్ గారి విగ్రహం ఆవరణంలో, ఎమ్మెల్యే రోషన్ కుమార్ గారి జన్మదిన వేడుకలు, గ్రామస్తులు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్రంపల్లి సొసైటీ చైర్ పర్సన్ తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి ( చిన్నబాబు)పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మరియు ,తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను గానం గా విజయవంతం చేశారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం




**రామాపురం, మే.11:** రామాపురం మండలం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ప్రకృతి వ్యవసాయ కూరగాయల మార్కెట్ను ఏర్పాటు చేసి విక్రయించడం జరుగుతుంది ప్రతి సోమవారం స్టాల్ ని ఏర్పాటు చేసి అధికారులకు మరియు రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ముఖ్యంగా ఈరోజు రామాపురం మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి వచ్చి మార్కెట్ ను సందర్శించి ఉత్పత్తులన్నీ బాగున్నాయని ఇలా వారం వారం చేయడం వల్ల కొంతవరకైనా ఆరోగ్యాలతో పాటు హాస్పిటల్ కి పోయే ఖర్చు కూడా తగ్గుతుందని తెలియజేశారు. లక్కిరెడ్డిపల్లి ఏ డి ఏ జయరాణి మాట్లాడు తూ ప్రకృతి వ్యవసాయం రామాపురం మండలంలో ప్రతి వారము స్టాల్ పెడుతున్నారని వినియోగదారులు కూడా బాగా కొంటున్నారని చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో రసాయన వ్యవసాయం చేయకుండా ప్రకృతి వ్యవసాయం చేయాలని అలాగే 30 రకాలు తగ్గకుండా ప్రతి రైతు వేసుకోవాలని తెలియజేశారు మార్కెటింగ్ ఎం.టి రవీంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రతి మండలంలోనూ ప్రతి సోమవారం స్టాల్స్ ఏర్పాటు చేస్తామని ఇక్కడ క్యాడర్స్ తో పాటు రైతులు కూడా ఉత్పత్తుల తెచ్చి నేరుగా విక్రయించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరామిరెడ్డి సుధాకర్ నారాయణరెడ్డి వెంకటరమణ అనిత సూరం శ్రీదేవి మరియు మండల నాయకులు దేవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు బెదరని వైసీపీ కేడర్..!

**-ఆత్మీయ నేతలకు చెవిరెడ్డి ఇంట ఐక్యత విందు**
**అక్రమ కేసులకు భయపడేది లేదన్న తిరుచానూరు పార్టీ నేతలు**
**రాజకీయ వేధింపులతో తమ బంధాన్ని తెంచలేరన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**తిరుపతి, మే.11** తిరుపతి సమీపంలోని చెవిరెడ్డి నివాసంలో ఆదివారం ఆత్మీయ నేతలకు ఐక్యత విందు ఏర్పాటు చేశారు. రాజకీయ వేధింపులో భాగంగా తిరుచానూరు ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఇటీవల తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. వారందరూ బెయిల్ పై విడుదలయ్యాక తమ నాయకుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలిశారు. ఆత్మీయ నేతలకు తన ఇంటి వద్దనే విందు ఏర్పాటు చేసి ఐక్యతను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అయితే అలాంటి ఒత్తిళ్లకు, బెదిరింపులకు వైసీపీ కేడర్ భయపడదని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ వేధింపులతో తమ మధ్య ఉన్న ఆత్మీయ బంధాలను ఎవరూ తెంచలేరన్నారు. నాయకులు, కార్యకర్తలతో తమ అనుబంధం మరింత బలపడుతుందే తప్ప తగ్గదని వ్యాఖ్యానించారు.

## ఏలూరు ఆర్. ఆర్. పేట, శంకర మఠం సమీపంలో కళ్యాణి హోటల్ ల్యాండ్ మార్క్ ని ప్రారంభించిన ఏలూరు ఏమ్.ఎల్. ఏ.బడేటి.





**ఏలూరు, మే 11.** శంకర మఠం సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన కళ్యాణి హోటల్ ల్యాండ్ మార్క్ ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య గారితో కలసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్-ఎస్ ఎం ఆర్ పెదబాబు దంపతులు ...

# హిందూ వానర దైవం - వీర హనుమ వైభవం

**(12 మే "పెద్ద హనుమజ్జయంతి" శుభ సందర్భంగా)**

హిందువుల హృదయాంతరంగాల్లో వానర దేవుడుగా, సంకట మోచనుడిగా వీర భక్త హనుమ సుస్థిర స్థానం సంపాదించు కున్నారు. చైత్రమాసంలో శుక్లపక్షం పూర్ణిమ తిథి రోజున, అనగా 02 ఏప్రిల్ 2026న "హనుమాన్ జయంతి"ని, అదే విధంగా 12 మే రోజున పెద్ద హనుమజ్జయంతిని భక్తకోటి అత్యంత ఉత్సాహం, ఉల్లాసం, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అనాదిగా ఆధ్యాత్మిక సాంప్రదాయంగా మారింది. రామ నవమి రోజున శ్రీరాముడు జన్మించిన కొద్ది రోజులకు హనుమాన్ జన్మించడం ఓ అద్భుత సందర్భం. శివుడి రుద్ర అవతారంగా మారుతిని పరిగణిస్తారు. మాతా అంజలి, వనరాజు కేసరి దంపతులకు సూర్యోదయ సమయాన జన్మించిన సంకట మోచనుడికి అనేక ప్రియమైన పేర్లు ఉన్నాయి. అంజని పుత్రుడు, మారుతి నందనుడు, భజరంగ్‌బలి, సంకట మోచనుడు, ఆంజనేయుడు, పవన సుతుడు, హనుమంతుడు లాంటి పలు నామాలతో భక్తులు నోరారా పిలుచుకుంటూ పుణీతులు కావడం చూస్తున్నాం.

రెండు పర్యాయాలు హనుమన్ జయంతి వేడుకలు:
హిందు శాస్త్రాల ప్రకారం హనుమంతుడు నేటికీ మన మధ్య ఉంటూ భక్తుల కోర్కెలను తీర్చుతూ, సర్వాంతర్యామిగా సంచరిస్తూనే ఉన్నాడని పేర్కొనబడింది. ఏడాదికి రెండు పర్యాయాలు చిన్న, పెద్ద హనుమాన్ జయంతులను నిర్వహించుకోవడం చూస్తున్నాం. హనుమ జన్మదినాన్ని పురస్కరించుకొని చైత్ర మాస శుక్లపక్షంలో పూర్ణిమ రోజున (02 ఏప్రిల్ 2026) ఒక హనుమాన్ జయంతిని, చైత్ర పూర్ణిమ (12 మే 2026) రోజు పెద్ద హనుమజ్జయంతిని, మార్గశిర అమావాస్య రోజున (డిసెంబర్ మాసంలో) రాక్షస రాజు రావణుడిపై శ్రీరాముడి విజయంగా "హనుమ విజయం" పేరున 2వ హనుమ జయంతిని నిర్వహించుకుంటున్నాం. హనుమాన్ జయంతిని వేరు వేరు రాష్ట్రాలు వేరు వేరు తేదీల్లో జరుపుకోవడం జరుగుతున్నదని తెలుసుకోవాలి.

హనుమన్ జయంతి వేడుకలు:
హనుమాన్ జయంతి రోజున వేకువ జామున నిద్రలేసి స్నానాలు చేసి, నూతన ఎరుపు రంగు వస్త్రాలు ధరించి హనుమాన్ లేదా సీతారాముల దేవాలయాలకు వెళ్లి దైవ దర్శనం చేసుకొని పూజలు నిర్వహించడం తరుచుగా కనిపిస్తుంది. హనుమన్ కీర్తిని ప్రస్తుచించడానికి మనసారా కీర్తనలు, ఉపవాస దీక్షలు, రామాయణ పఠనాలు, దాతృత్వ సేవలు, భజనలు, హనుమ విగ్రహ ర్యాలీలు, సుందరకాండ పఠనాలు, లడ్డు/బోధది/అప్పాల ప్రసాద వితరణలు, వ్రతాలు చేయడం, హనుమ విగ్రహాలకు చందన అలంకరణలు, పేదలకు/భక్తులకు అన్న ప్రసాద వితరణ లు, ధ్యానాలు,ధూపదీప నైవేద్యాల సమర్పణలు, అభిషేకాలు, ఆరతి ఇవ్వడం,పూలు/పండ్ల/తాంబూల సమర్పణలు, మంత్రోచ్చ రణలు, దానధర్మాలు లాంటి పూజలను భక్తకోటి భక్తిప్రపత్తులతో నిర్వహిస్తారు.

41-రోజుల హనుమన్ దీక్షలు :
తెలుగు రాష్ట్రాల్లో 41 - రోజుల పాటు చైత్ర పూర్ణిమ (02 ఏప్రిల్ 2026) నుంచి వైశాఖ శుక్లపక్ష 10వ రోజు వరకు లేదా చైత్ర పూర్ణిమ నుంచి 41వ రోజు హనుమాన్ పెద్ద జయంతి (12 మే 2026) వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో బ్రహ్మచర్యం పాటిస్తూ, కఠోర నియమనిబంధనలు, దురలవాట్లకు నిషేధం విధించుకొని భక్తిభావంతో నిర్వహిస్తారు. హనుమాన్ చాలీసా పారాయణంతో దుష్టశక్తులు తొలగి శాంతి, శ్రేయస్సులు లభిస్తాయనా ప్రగాఢంగా విశ్వసిస్తారు. సీతారాముల అత్యంత ప్రియమైన భక్తుడిగా హనుమకు పేరు ఉంది.

భక్తి, దైవిక శక్తి స్వరూపుడైన హనుమంతుడిని నిజాయితీగా సేవించడం ద్వారా భక్తులు శ్రేయస్సు, దీర్ఘాయువు, దుష్ప్రభావాల నుంచి ఉపశమనం కలుగుతాయి. హనుమాన్ సేవ చేయడం ఫలితంగా మనో బలం, సంపూర్ణ ఆరోగ్యం, శత్రువుల నుంచి రక్షణ, అడ్డంకుల నుంచి విముక్తి ప్రసాదించబడతాయి. జీవితాల్లో కష్టనష్టాల దుఃఖాలను తొలగించే హనుమాన్ జయంతి శుభ గడియల్లో మనసారా చిరంజీవి పవనపుత్రుడిని మనసారా ఆరాదిద్దాం, వారి ఆశీస్సుల దీవెనలను పొందే అర్హత సాధిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కరుణ, దయ, నిస్వార్థ సేవలకు ప్రతీకలు నర్సులు

**(12 మే "అంతర్జాతీయ నర్సుల దినోత్సవం" సందర్భంగా)**

ఆసుపత్రులు,క్లినిక్స్,కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు లాంటి ప్రదేశా ల్లో అతి ముఖ్యంగా కనుపించే కరుణామయుల్లో నర్సులు వస్తారు. రోగులకు అత్యవసర వైద్య సేవలు, సిస్టర్స్ వలె ఆత్మీయ చేయూతలు, రోగులకు వైద్యంతో పాటు భావేద్వేగ విశ్వాసాలను అందించే నిస్వార్థ ఉద్యోగులు,శస్త్రచికిత్సల్లో సహాయం, అంకిత భావాలకు వారే ప్రతినిధులు, బేషరతుగా సాయం చేసే అమృత హస్తాలు, క్రిటికల్ కేర్, అవుట్‌పేషంట్ సేవలు, రోగుల సగం వ్యాధిని పోగొట్టదల్లే ఔషధ సపర్యలు చేస్తున్న నర్సుల అమూల్య సేవలను గుర్తించి, వారి అమూల్య సేవలకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ప్రతి ఏట ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం 12 మే రోజున ప్రపంచవ్యాప్తంగా 1974 నుంచి "అంతర్జాతీయ నర్సుల దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా మారింది.

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం-2026 ఇతివృత్తం:
నేడు 205వ నైటింగేల్ జన్మదినం రోజున 2026 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఇతివృత్తంగా "మన నర్సులు, మన భవిష్యత్తు : నర్సుల సాధికారతతో ప్రాణాలకు సురక్ష" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నర్సుల పాత్ర వైద్య విధానంలో అవిభాజ్యమైనదిగా గుర్తించబడినప్పటికీ వారు ఎన్నో సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నారు. నర్సు శాస్త్రీయ విద్య, పని ప్రదేశ్ పరిస్థితులు, శారీరక/మానసిక/నైతిక సమస్యలు, నాయకత్వం, వలసలు లాంటి సవాళ్ల నడుమ నర్సులు తమ విధులను నిర్వహిస్తున్నారు. రోగులకు స్వాస్థత చేకూర్చుతున్న నర్సుల శ్రేయస్సు, భద్రత ఆసుపత్రి యాజమాన్యాలు, రోగుల ప్రవర్తన మీద ఆధారపడి ఉంటాయి.

1974లో అధికారికంగా ప్రారంభమైన "ఇంటర్నేషనల్ నర్సెస్ డే" సందర్భంగా నర్సుల నిస్వార్థ సేవలను కొనియాడడం, వారికి కాలానుగుణంగా శిక్షణలు ఇవ్వడం, స్పెషలైజేషన్ విభాగాలను తెరవడం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. కరుణ, దయ, నిస్వార్థత, అవిశ్రాంత సేవ చేస్తున్న నర్సులకు కృతజ్ఞతలు తెలియజేద్దాం, వారికి తగు రీతిలో సన్మానాలు చేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# సోమనాథుడి అమృత మహోత్సవం

**("సోమనాథ క్షేత్ర పునఃప్రతిష్టకు 75 ఏండ్లు" పూర్తి అయిన శుభ సందర్భంగా)**

భారీ సంపదల నెలవుగా నిలిచిన పరమ పవిత్ర సోమనాథ పుణ్య క్షేత్రంపై ముస్లిమ్ పాలకులు 17 సార్లు దండయాత్రలు చేసి ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. క్రీ శ 1024లో గజనీ మహమ్మద్? దండయాత్రలో ఆలయం భారీగా నష్టపోయింది. స్థానికలు తిరిగి నిర్మాణాలు చేపట్టినా ఢిల్లీ పాలకులు అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ ఔరంగాజేబ్ దుష్ట పాలనల్లో ఆలయంపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో "జూనాగఢ్ సంస్థానాన్ని" భారత యూనియన్‌లో విలీనం చేయడం, తర్వాత నాటి భారత తొలి హోంశాఖ మంత్రి ఉక్కు మనిషి "సర్దార్ వల్లభాయ్ పటేల్" ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలు ఇచ్చారు. సోమనాథ్ ఆలయ పునర్ నిర్మాణం 1947లో ప్రారంభమై 1951లో పూర్తి కావడంతో నాటి భారత రాష్ట్రపతి "బాబు రాజేంద్ర ప్రసాద్?" చేతుల మీదుగా ప్రారంభం అయ్యింది. నాటి నుంచి నేటి వరకు 75 ఏండ్లు పూర్తి చేసుకొని ప్రాణ ప్రతిష్ట ప్లాటినం జూబ్లీ వేడుకలు జరుగుతున్న శు భ సందర్భంగా ప్రస్తుతం సోమనాథుడికి అమృత మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ శుభ సందర్భంగా నిర్వహిస్తున్న "సోమనాథ అమృత పర్వం" పుణ్య కార్యక్రమానికి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఆలయాన్ని సందర్శించడం జరుగుతోంది.

సోమనాథ జ్యోతిర్లింగ క్షేత్ర చరిత్ర:
ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ప్రథమ స్థానం గుజరాత్, సౌరాష్ట్ర అరేబియా సముద్ర తీరాన నిర్మితమైన సోమనాథ క్షేత్రానికే దక్కింది. చంద్రుడి శాప విముక్తి జరిగిన క్షేత్రం కాబట్టి సోమనాథ క్షేత్రంగా పేర్కొనబడింది. సిరి సంపదలకు నెలవైన ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు జ్యోతిర్లింగ ఆకారంలో యుగ యుగాల నుంచి భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. మందిర చరిత్రలో లెక్కలేనన్ని సార్లు విదేశీ రాక్షస పాలకుల చేతుల్లో దండయాత్రలను చవి చూసి కూడా ధైర్యంగా, సగర్వంగా నిలబడి భక్తులకు దీవెనలు అందిస్తున్నది. స్కాంద పురాణ వివరణ ప్రకారం దక్ష ప్రజాపతికి చెందిన 27 మంది కుమార్తెలను చంద్రుడికి ఇచ్చి వివాహం చేస్తాడు. ఆ 27 మంది భార్యల్లో రోహిణి అనే ఒక్క దానినే చంద్రుడి అతిగా ఇష్టపడి, మిగిలిన 26 మంది భార్యను నిర్లక్ష్యం చేస్తాడు. ఇలా నిరాదరణకు గురైన 26 మంది భార్యకు తమ తండ్రి దక్షుడితో మొరపెట్టుకుంటారు. మామ దక్షుడు తన అల్లుడు చంద్రుడిని మందలించినా చంద్రుడి ప్రవర్తనలో మార్పు కనిపించదు. దీనితో కోపోద్రిక్తుడైన దక్షుడు తన అల్లుడైన చంద్రుడిని క్షయ రోగగ్రస్తుడు కమ్మని శపిస్తాడు. దీనితో చంద్రుడు క్రమం క్షీణించడంతో ప్రకృతి ఔషధాలు, పుష్పాలు వికసించడం ఆగి పోతుంది. దీనిని గమనించిన సమస్త రోగులు బ్రహ్మని ప్రార్థించగా ఆయన మహామృత్యుంజయ మంత్రానుష్టానంతో శంకరున్ని ఆరాధించమని చంద్రుడితో చెబుతాడు. చంద్రుడు చేసిన తపస్సుతో ప్రసన్నుడైన శంకరుడు ప్రత్యక్షమై చంద్రుడిని రోగ విముక్తుడిని చేస్తాడు. దీనితో కృష్ణ పక్షంలో చంద్రకళ రోజు రోజుకు తగ్గుతూ, శుక్ల పక్షంలో దినదినం పెరుగుతుంది. శాపవిముక్తి పొందిన చంద్రుడు పరమానందతతో పరమేశ్వరుడికి స్వర్ణ దేవాలయం నిర్మించినట్లు పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. నాటి నుంచి చంద్రుడి కోరిక మేరకు సోమనాథ జ్యోతిర్లింగరూపంలో పార్వతీ సమేతంగా వెలసి భక్తులను, ముఖ్యంగా కుష్టు రోగులను కటాక్షిస్తున్నాడు ఆ పరమేశ్వరుడు. అనంతర కాలంలో శిథిలావస్థకు చేరిన ఈ ఆలయాన్ని 'రావణబ్రహ్మ' వెండితో పునర్ నిర్మించగా, ద్వాపర యుగంలో 'శ్రీ కృష్ణుడు' చంపదు చెక్కలతో నిర్మించినట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత 'రాజా భీమ్‌దేవ్' ఈ ఆలయాన్ని రాతితో పునర్నిర్మించాడని గమనించాలి.

భారతీయ ఆత్మగౌరవానికి ప్రతీక:
సృష్టిలో తొలి జ్యోతిర్లింగం కావడంతో దీనికి ప్రత్యేక గుర్తింపు దక్కింది. సోమనాథేశ్వరుడు చెప్పే శివతత్వం...పునరుత్థానం. రాజకీయపరంగా ఇదొక దేశ సమగ్రతకు చిహ్నం. ఆధ్యాత్మికంగా ఇది మృత్యువుపై గెలిచిన అమరత్వం. సామాజికంగా పడి లేచిన భారతీయ జీవన విధాన కెరటం. సత్యాన్ని ఎన్నిసార్లు అణచివేసినా, మళ్లీ వెలుగులోకి వచ్చిన తీరు అద్భుతమైన దైవ నిర్ణయం. సోమనాథ్ ఆలయం కేవలం గుడి మాత్రమే కాదని, భౌగోళికంగా దక్షిణ ధ్రువానికి నేరుగా ఉన్న "గేట్ వే" అని భావించాలి. దాడులు, ప్రకృతి విపత్తులను తట్టుకుంటూ నిలబడిన సోమనాథుడి తేజస్సు మానవాళి శాంతియుత జీవనానికి పునాదులు వేయాలని కోరుకుందాం. సముద్ర హోరు, చంద్రుల్ని వెన్నెల, శివుని ధ్యానం - ఈ మూడింటి కలయికగా నిలిచిన సోమనాథ మందిరం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన రహస్య ఆధ్యాత్మిక కేంద్రంగా పేరొందడం సముచితమైన దైవ నిర్ణయంగా భావించాలి. సనాతన సంస్కృతి స్వాభిమానానికి చిరస్థాయిగా నిలిచిన ప్రతీక మన సోమనాథ జ్యోతిర్గింగం, భారతీయ ఆత్మగౌరవానికి ప్రతీక. సనాతన సంప్రదాయ వైభవం, భారతీయ సంస్కృతి పునర్జాగరణం.

పర్యావరణ హితమైన మందిరాల్లో 'నెట్-జీరో కార్బన్' కాలుష్య రహిత క్షేత్రంగా సోమనాథ ఆలయం తన ప్రత్యేకతను చాటుకుంటున్నది. ప్రతి ఏటా దాదాపు కోటి మంది భక్తులు దర్శించే సోమనాథ క్షేత్రానికి స్వర్ణయుగం ప్రారంభం అయినట్లు విశ్వసిస్తున్నారు. అజేయ శక్తికి తొలి చిహ్నం అయిన సోమనాథ మందిరం "మరు-గుర్తు శైలి"లో జరిగింది.

జై సోమవాథ్ : జై పరమేశ్వర్ : జై జ్యోతిర్లింగ్.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఆత్మ రక్షణకు కరాటే దోహదం

**ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి**
**క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ఎమ్మెల్యే దొరకడం అదృష్టం**
**సినీ నటుడు సుమన్**
**పటాన్ చెరులో అట్టహాసంగా ముగిసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక 10వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు**
**విజేతలకు సినీ నటుడు సుమన్ తో కలిసి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**







**పటాన్ చెరు** :ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థినిలు, మహిళలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలని, దీని ద్వారా మానసిక ప్రశాంతత శారీరక ధారుడ్యత లభిస్తుందని సినీ నటుడు సుమన్ అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని భారతరత్న పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సౌజన్యంతో లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక పదవ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, మహా రాష్ట్ర, కేరళ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో హీరో సుమన్ మాట్లాడు తూ.. క్రీడల పట్ల ఆసక్తి కలిగి నిరంతరం క్రీడల అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దొరకడం పటాన్ చెరు నియోజకవర్గం ప్రజల అదృష్టమని అన్నారు గత పది సంవత్సరాలుగా జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు సహకారం అందించడం పట్ల అభినందనలు తెలిపారు. తాను విద్యార్థి దశ నుండి మార్షల్ ఆర్ట్స్ ని నేర్చుకోవడం ప్రారంభించామని, 50 సంవత్సరాలు గడిచిన ఇంకా ఆసక్తి తగ్గలేదని తెలిపారు. చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడ లకు పటాన్చెరు కేంద్రంగా నిలవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, షకీల్, రామ్మోహన్, వినోద్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్కాట్లాండ్ జట్టులో ఇంగ్లండ్ స్టార్.. అండర్-19 అమ్మాయిలకు తొలి అవకాశం..!

మహిళల టీ20 ప్రపంచకప్ కోసం స్కాట్లాండ్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. రెండోసారి మెగా టోర్నీకి అర్హత సాధించిన స్కాట్లాండ్‌కు క్యాథరీన్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. సోమవారం సెలెక్టర్లు ఎంపిక చేసిన 15 మందితో కూడిన పటిష్టమైన బృందంలో తొమ్మిదేళ్లుగా జాతీయ జట్టుకు ఆడని కిర్‌స్టిన్ గోర్డన్ చోటు దక్కింది. అండర్-19 టీ20 వరల్డ్‌కప్‌లో మెరిసిన పలువురికి మెగా టోర్నీకి తీసుకోవడం విశేషం.ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గ్లోబల్ క్వాలిఫయర్‌లో సూపర్ సిక్స్ చేరడం ద్వారా రెండోసారి టోర్నీకి అర్హత సాధించింది స్కాట్లాండ్. ఈ మెగా ఈవెంట్‌లో సత్తా చాటాలనే ఉద్దేశంతో సీనియర్లు, జూనియర్లకు ప్రాధాన్యమిచ్చారు సెలెక్టర్లు. ముఖ్యంగా 2018లో ఇంగ్లండ్‌కు ఆడిన కిర్‌స్టీ గోర్డన్ ఈసారి సొంతదేశం జెర్సీతో మెగా



టోర్నీలో పాల్గొననుంది. 2017 తర్వాత కిర్‌స్టిన్ స్కాట్లాండ్‌కు ఆడడం ఇదే తొలిసారి. అలానే.. నిరుడు అండర్-19 టీ20 వరల్డ్‌కప్‌లో రాణించిన బౌలర్ గాబ్రియెల్లా ఫొంటెన్లా, వికెట్ కీపర్ బ్యాటర్ పిప్పా స్ప్రౌల్, అన్‌క్యాప్డ్ బౌలర్ మైసీ మసీరాలు తొలిసారి సీనియర్ టీమ్‌కు ఎంపికయ్యారు.'ప్రపంచకప్ కోసం పదిహేను మందిని ఎంపిక చేయడం చాలా కష్టంగా అనిపించింది. చాలామంది ప్రతిభావంతులు ఉండడమే అందుకు కారణం. గతకొన్నేళ్లుగా స్కాట్లాండ్‌లో మహిళల క్రికెట్‌కు పెరుగుతున్న ఆదరణకు ఇది నిదర్శనం. మెగా టోర్నీ కోసం అన్ని విభాగాల్లో సమతూకంతో కూడిన బృందాన్ని ఎంపిక చేశాం. ఈ స్క్వాడ్ కచ్చితంగా ప్రపంచకప్‌లో విజయవంతం అవుతుదనే నమ్మకముంది. స్క్వాడ్‌లో కిర్‌స్టీ గోర్డన్ వంటి ప్రపంచస్థాయి క్రికెటర్లు ఉన్నారు.
గోర్డన్ రాకను మేము స్వాగతిస్తున్నాం. స్కాట్లాండ్ క్రికెట్ ప్రమాణాలు మెరుగుపరి చేందుకు ఆమె తోడ్పడుతుందనే నమ్మకముంది. ఆమెతో కలిసి పనిచేసేందుకు.. తన నైపుణ్యాలను మరింత సానబెట్టేందుకు ఎదురు చూస్తున్నా' అని వల్లసీ పేర్కొంది. ప్రపంచకప్ కంటే ముందు బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లతో ముక్కోణపు సిరీస్ ఆడనుంది.స్కాట్లాండ్ వరల్డ్‌కప్ స్క్వాడ్ : క్యాథరీన్ బ్రౌసీ(కెప్టెన్), చోలె అబెల్, ఒలివియా బెల్, సారాయ్ బ్రైసీ, డార్సీ కార్టర్, ప్రియాంజ్ ఛటర్జీ, గాబ్రియెల్లా ఫొంటెన్లా, క్యాథరిన్ ఫ్రేజర్, కిర్‌స్టీ గోర్డన్,మెక్‌కొల్ ,స్ప్రౌల్.


# వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్‌కు అగ్రస్థానం.. ప్రపంచకప్ బెర్తు ఖాయమైందిగా..!



ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు అగ్రస్థానం కొల్లగొట్టింది. వార్షిక వన్డే ర్యాంకింగ్స్ టీమిండియా అత్యధికంగా పాయింట్లతో మొదటి స్థానం దక్కించుకుంది. రేటింగ్ కొద్దిగా తగ్గినప్పటికీ 118 పాయింట్లతో శుభ్‌మన్ గిల్ సేనకు తొలి ర్యాంక్ సొంతమైంది. తద్వారా వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా, నమీబియా, జింబబ్వే సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న వన్డే ప్రపంచకప్ పోటీలకు భారత్ నేరుగా అర్హత సాధించనుంది.వార్షిక వన్డే ర్యాంకింగ్స్ కోసం ఐసీసీ కీలక అంశాలపై దృష్టి సారించింది. నిరుడు మే నుంచి ఆడిన మ్యాచ్‌లకు వంద శాతం.. గత రెండు ఏళ్లలో సాధించిన విజయాలకు యాభై శాతం ప్రాధాన్యం ఇస్తూ ర్యాంకింగ్స్ ప్రకటించింది ఐసీసీ. ఐసీసీ పురుషుల వన్డే జట్టు ర్యాంకింగ్స్‌లో భారత్ అగ్రస్థానం సాధించింది. ఆ తర్వాత న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ఉన్నాయి అని ఐసీసీ అధికారిక ప్రకటనలో వెల్లడించింది.గత రెండేళ్లలో వన్డే క్రికెట్‌లో అదరగొడుతున్న న్యూజిలాండ్(113 పాయింట్లు), ఆస్ట్రేలియా(109 పాయింట్లు) రెండు, మూడు ర్యాంకులో నిలిచాయి. దక్షిణాఫ్రికా జట్టు 102 పాయింట్లతో నాలుగులో.. పాకిస్థాన్ 98 పాయింట్లతో ఐదో ర్యాంక్ సాధించాయి. శ్రీలంక, అఫ్గనిస్థాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ టాప్-10లో చోటు దక్కించు కున్నాయి. అయితే.. వీటిలో ఎనిమిది ర్యాంకులోని జట్లన్నీ నేరుగా వన్డే అర్హత సాధించనున్నాయి.

# విజయం మిగిల్చిన మచ్చ.. నా పోరాటానికి సాక్ష్యమిదిగో..!

ముంబై ఇండియన్స్‌పై వీరోచిత ఇన్నింగ్స్ ఆడిన కృనాల్ పాండ్యా మరోసారి తాను మ్యాచ్ విన్నర్ అని నిరూపించుకున్నాడు. రాయ్ పూర్‌లో బ్యాటింగ్‌కు ఏమాత్రం అనుకూలించని వికెట్ మీద గొప్ప బ్యాటింగ్ ప్రదర్శనతో ఆర్సీబీని గెలిపించాడు కృనాల్. ఓవైపు కండరాలు పట్టేసినా.. శరీరం సహరించకున్నా పట్టువదలని అతడు.. సంచలన ఆటతో ముంబై ఓటమిలో కీలకమయ్యాడు. మ్యాచ్ అనంతరం విజయం మిగిల్చిన మచ్చ ఇదుగో అని ఆ ఆల్‌రౌండర్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటో పంచుకున్నాడు.రాయ్‌పూర్‌లో ప్రధాన ఆటగాళ్లు విఫలమైన చోట కృనాల్ చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లను కాచుకున్న ఈ లెఫ్ట్ హ్యాండర్ ఓ దశలో కండరాలు పట్టేసినా పట్టువిడవలేదు. క్రీజులో పడుతూ లేస్తూనే సిక్సర్లు బాదిన అతడు 46 బంతుల్లో 73 పరుగులతో ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం భావోద్వేగానికి లోనైన కృనాల్.. తన పొట్టపై ఏర్పడిన గాయం మచ్చను చూపించాడు.'మన పోరాటం ఎంత గొప్పదో చెప్పడానికి కొన్ని మచ్చలు ఉదాహరణగా నిలస్తాయి' అనే క్యాప్షన్‌తో కృనాల్ తన బొడ్డు పైభాగంలో ఎడమవైపు కందిపోయిన చర్మం ఫొటోను పంచుకున్నాడు. క్రీజులో కింద పడడం మూలంగా కావచ్చు.. దాదాపు పావు భాగం చర్మం ఎర్రగా మారింది. గాయం



నొప్పిని భరిస్తూనే జట్టును గెలిపించే ఇన్నింగ్స్ ఆడిన కృనాల్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రస్తుతం 14 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆర్సీబీ.. తర్వాతి మూడు మ్యాచుల్లో కోల్‌కతా, పంజాబ్, సన్‌రైజర్స్‌ను ఢీకొట్టనుంది.పాండ్యా మెరుపులతో..రాయ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబైని 166కే కట్టడి చేసిన ఆర్సీబీ స్వల్ప ఛేదనలో తడబడింది. టాపార్డర్ విఫలమైనా.. ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా(73) మెరుపులతో కోలుకున్న బెంగళూరును ఆఖర్లో ముంబై బౌలర్లు వణికించారు. మ్యాచ్ చేజారుతున్న వేళ ఆపద్బాంధవుడిలా అవతరించాడు భువనేశ్వర్. కృనాల్, రొమారియో షెపర్డ్ వెంటవెంటనే ఔటయ్యాక చివరి ఓవర్లో 15 రన్స్ అవసరమైన వేళ.. రాజ్ బవ వైడ్, నో బాల్ వేయగా నాలుగో బంతిని కవర్స్ దిశగా భువి స్టాండ్స్‌లోకి పంపాడు. ఆ సిక్సర్‌తో ముంబై ఆశలు ఆవిరవ్వగా.. ఐదో బంతికి సింగిల్, ఆరో బంతికి రెండు తేడాతో గెలుపొందింది.

# గర్ల్‌ఫ్రెండ్ సప్రీన్‌తో ధర్మశాలలో హర్షదీప్ చక్కర్లు..



భారత క్రికెటర్ హర్షదీప్ సింగ్ తన గర్ల్‌ఫ్రెండ్ సప్రీన్ కౌర్‌తో చక్కర్లు కొడుతున్నారు. పంజాబ్ కింగ్స్ జట్టులో ఆడుతున్న అతను.. ధర్మశాల వీధుల్లో సప్రీన్‌తో తిరుగుతున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఆ సిటీలోని ఓ వీధిలో.. ఎటువంటి సెక్యూర్టీ లేకుండానే ఇద్దరూ తిరుగుతున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. లోకల్ మార్కెట్‌లో ఇద్దరూ మచ్చట్లు పెడుతూ వాకింగ్ చేస్తున్న దృశ్యాలను ఓ వ్యక్తి తన మొబైల్‌లో తీశాడు. యే దేకో కోహీ సెక్యూర్టీ నహీ అని అంటూ ఆ వీడియోలో ఓ వ్యక్తి పేర్కొన్నాడు. చాలా సాదాసీదాగా హర్షదీప్ తన గర్ల్‌ఫ్రెండ్‌తో తిరగడం అందర్నీ స్టన్ చేస్తోంది.భారత క్రికెట్ జట్టులో అతనికి మంచి గుర్తింపు ఉన్నా.. అతను మాత్రం చాలా సింపుల్గా సెక్యూర్టీ లేకుండా తిరుగుతున్నట్లు కొందరు కామెంట్ చేశారు. గతంలో కూడా ఈ ఇద్దరూ వీడియోలకు చిక్కారు. ఎయిర్‌పోర్టులో సప్రీన్ కౌర్ బ్యాగ్‌ను హర్షదీప్ పట్టుకున్నాడు.

# బౌలింగ్ కంటే బ్యాటింగే ఇష్టం.. ఆ సిక్సర్‌ను ఎంజాయ్ చేశా..!



పంతొమ్మిదో సీజన్‌లో పర్పుల్ క్యాప్ రేసులో ముందున్న భువనేశ్వర్ కుమార్ బ్యాటుతోనూ వారెవ్వా అనిపించాడు. ఆదివారం ముంబై ఇండియన్స్‌తో హోరాహోరీ మ్యాచ్‌లో ఆఖరి ఓవర్లో కవర్స్ దిశగా సిక్సర్‌తో ఆర్సీబీ విజయంలో కీలకమయ్యాడీ పేసర్. అతడి సిక్సర్‌తో ముంబై ఇంటిదారి పట్టగా బెంగళూరు విజయంతో మురిసింది. మ్యాచ్ అనంతరం ఇదే విషయంపై ప్రశ్నించగా 'అవును సిక్సర్‌ను చాలా ఆస్వాదించాను' అని భువనేశ్వర్ తెలిపాడు.డిఫెండింగ్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంతొమ్మిదో సీజన్‌లో దుమ్ము రేపుతోంది. ఆల్‌రౌండ్ షోతో అదరగొడుతున్న ఆదివారం ఉత్కంఠ పోరులో ముంబైపై విజయంతో టేబుల్ టాపర్‌గా నిలిచింది. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో భువనేశ్వర్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముంబై నుంచి లాగేసుకున్నాడు. సంచలన బౌలింగ్ ప్రదర్శనతోనే వార్తల్లో నిలుస్తున్న ఈ సీనియర్ పేసర్ ఈసారి బ్యాట్‌తోనూ జట్టును గెలిపించాడు. బంతితో నాలుగు వికెట్లు కూడా తీసినందుకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికైన భువి మాట్లాడుతూ.. 'నేను చాలాసార్లు బాగా బౌలింగ్ చేశాను. కొన్ని వికెట్లు తీశాను కూడా. నాకు బౌలింగ్ కంటే బ్యాటింగ్ చేయడం చాలా ఇష్టం. నిజంగా నేను ఆ సిక్సర్‌ను చాలా ఎంజాయ్ చేశాను' అని తెలిపాడు. ఫ్రాంచైజీ, హెడ్‌కోచ్, కెప్టెన్‌లు తనపై నమ్మకం ఉంచారని.. స్వేచ్ఛగా ఉండేందుకు అనుమతించడం కారణంగానే తాను గొప్పగా రాణిస్తున్నానని ఈ వెటరన్ చెప్పాడు. నేను విజయవంతమవ్వడంలో ఫిజియో, ట్రైనర్‌ల కృషి కూడా ఉందని భువి పేర్కొన్నాడు. ఇప్పటివరకూ 11 మ్యాచుల్లో 15.29 సగటుతో భువి 21 వికెట్లు పడగొట్టాడు. 15 రన్స్ అవసరమైన వేళరాయ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబైని 166కే కట్టడి చేసిన ఆర్సీబీ స్వల్ప ఛేదనలో తడబడింది. టాపార్డర్ విఫలమైనా.. ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా(73) మెరుపులతో కోలుకున్న బెంగళూరును ఆఖర్లో ముంబై బౌలర్లు వణికించారు. మ్యాచ్ చేజారుతున్న వేళ ఆపద్బాంధవుడిలా అవతరించాడు భువనేశ్వర్. చివరి ఓవర్లో రొమారియో షెపర్డ్ ఔటయ్యాక 15 రన్స్ అవసరమైన వేళ.. రాజ్ బవ వైడ్, నో బాల్ వేయగా నాలుగో బంతిని కవర్స్ దిశగా భువి స్టాండ్స్‌లోకి పంపాడు. ఆ సిక్సర్‌తో ముంబై ఆశలు ఆవిరవ్వగా.. ఐదో బంతికి సింగిల్, ఆరో బంతికి రెండు పరుగులు రాగా బెంగళూరు 8 వికెట్ల తేడాతో గెలుపొందింది.

# జూఖ హ్యాట్రిక్ విక్టరీస్.. ఇప్పటికీ ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కడం అంత ఈజీ కాదు!

ఐపీఎల్ 2026లో తొలి మూడు మ్యాచ్‌లు ఓడిన సీఎస్కే.. ఇప్పుడు వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచి ప్లే ఆఫ్స్ రేసులో దూసుకెళ్తోంది. చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం 12 పాయింట్లతో ఐదో స్థానంలో ఉండగా.. ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టాలంటే ఇంకో నాలుగు పాయింట్లు కావాలి. సీఎస్కే తన చివరి మూడు మ్యాచ్‌లలో రెండు కచ్చితంగా గెలిచి తీరాల్సిందే. సీఎస్కే తన చివరి మ్యాచ్‌లను లక్నో, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌తో ఆడనుంది.వరుసగా మూడు పరాజయాలతో ఈ సీజన్‌ను ఆరంభించిన చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పుడు హ్యాట్రిక్ విక్టరీస్‌తో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకెళ్తోంది. అసలు అట్టడుగు స్థానంలో పడి ఉన్న జట్టు, పదో స్థానంతోనే సీజన్‌ను ముగిస్తుందని అందరూ అనుకున్నారు. ఇక సీఎస్కే పని అయిపోయింది కనీసం లీస్ట్ నుంచి టాప్ 5లోకి కూడా రాదేమోనని మాటలు అన్నారు. కానీ ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ విక్టరీస్‌తో టాప్ 5లో నిలిచింది. అయితే, ఇంత స్ట్రాంగ్‌గా ఉన్న సీఎస్కే ఇప్పటికీ ప్లే ఆఫ్స్‌కు వెళ్లడం మాత్రం అంత ఈజీ అయితే కాదు.



చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో కొనసాగుతోంది. లక్నో సూపర్ జెయింట్స్‌పై విజయం తర్వాత ఆరో స్థానంలో ఉన్న సీఎస్కే.. రాజస్థాన్ రాయల్స్‌ను కిందకి నెట్టేసి ఐదో స్థానానికి వచ్చేసింది. మొత్తం 11 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ ఆరు మ్యాచ్‌లలో గెలిచి, ఐదు మ్యాచ్‌లలో ఓడింది. మొత్తం 12 పాయింట్లతో ఐదో స్థానంలో కొనసా గుతోంది. పాయింట్స్ టేబుల్‌లో సీఎస్కేకి పైన ఉన్న నాలుగు జట్లలో ఆర్సీబీ, సన్‌రైజర్స్, గుజరాత్ టైటాన్స్ 14 పాయింట్లతో కొనసాగు తుండగా.. పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో ఉంది. ప్లే ఆఫ్స్‌లో ఏ జట్టు అయినా అడుగుపెట్టాలంటే 16 పాయింట్లు కచ్చితంగా రావాల్సిందే. అంటే టాప్ 4 జట్లు ఇంకొక్క మ్యాచ్, పంజాబ్ రెండు మ్యాచ్‌లు గెలవాల్సి ఉంటుంది.సీఎస్కే ప్రస్తుతం 12 పాయింట్లతో ఉంది.. ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే 16 పాయింట్లు రావాలి, అంటే ఇంకొక్క రెండు మ్యాచ్‌లు కచ్చితంగా గెలవాల్సిందే. ఈ సీజన్‌లో సీఎస్కేకి మిగిలింది మూడు మ్యాచ్‌లు.. ఈ మూడింటిలో రెండు తప్పనిసరిగా గెలవాల్సిందే. సీఎస్కే ఈ మూడు మ్యాచ్‌లను లక్నో, సన్‌రైజర్స్, గుజరాత్ టైటాన్స్ మీద ఆడాల్సి ఉంది.ఈ మూడు జట్లపై ఈ సీజన్‌లో ఒక్కొక్కసారి ఆడింది. అందులో లక్నో మినహా మిగతా రెండు జట్లపై కూడా ఓడిపోయింది. ఈ మూడు మ్యాచ్‌లలో కూడా చెపాక్ వేదికగా కేవలం ఒక్క మ్యాచే ఉండగా, మిగతా రెండు బయట ఆడాల్సిందే. ఇందులో లక్నో సూపర్ జెయింట్స్ ఇప్పటికే ఎలిమినేట్ కాగా.. సన్‌రైజర్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నాయి. అంటే సన్‌రైజర్స్, గుజరాత్‌కి కూడా సీఎస్కే మీద మ్యాచ్ కీలకమే. దాంతో సీఎస్కే బ్యాక్ టు బ్యాక్ విక్టరీలు సాధించినప్పటికీ ప్లే ఆఫ్స్ అడుగుపెట్టడం కత్తి మీద సామే అని చెప్పొచ్చు.

# టాస్ గెలిచిన ఢిల్లీ.. పంజాబ్ ముందంజ వేసేనా..!



ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో రసవత్తర పోరుకు వేళైంది. హ్యాట్రిక్ ఓటములతో ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన పంజాబ్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో ఇంటిదారి పట్టేలా ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ తలపడుతున్నాయి. ధర్మశాల వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో గెలిచి ముందంజ వేయాలని ఇరుజట్లు పట్టుదలతో ఉన్నాయి. టాస్ గెలిచిన అక్షర్ పటేల్ పంజాబ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు.గత మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ రికార్డు లక్ష్యాన్ని ఛేదించి ఢిల్లీకి షాకిచ్చింది. కేఎల్ రాహుల్ శతకంతో 263 పరుగుల భారీ స్కోర్ కొట్టినా ప్రభ్‌సిమ్రన్ సింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ల విధ్వంసానికి కొండంత లక్ష్యం కరిగిపోయింది. అయితే.. ఫీల్డింగ్ వైఫల్యం, క్యాచ్‌లు వదిలేయడం వంటి బలహీనతలను అధిగమించలేక పంజాబ్ వరసగా మూడింటా ఓడింది. ప్లే ఆఫ్స్ పోటీ ఎక్కువైన నేపథ్యంలో ఇప్పుడు ఢిల్లీపై గెలిస్తేనే అయ్యర్ సేన టాప్‌లోకి వెళ్లగలదు. అటు ఢిల్లీ కూడా ఈ మ్యాచ్‌ను ప్రతిష్మాత్మకంగా తీసుకోనుంది. టాస్‌కు ముందు ఆసీస్ పేసర్ ద్వారుషీ పంజాబ్ తరఫున డెబ్యూట్ క్యాప్ అందుకున్నాడు.పంజాబ్ తుది జట్టు : ప్రభ్‌సిమ్రన్ పొరెల్, సహిల్ పరాక్,

# గోండా చేరుకున్న వినేశ్ పోగట్ .. ఆమె వివరణ సరిపోలేదన్న డబ్ల్యూఎఫ్ఐ

అయోధ్య: రెజ్లర్ వినేశ్ పోగట్ వివాదం ఇంకా రాజుకుంటోంది. జాతీయ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నీలో పాల్గొనేందుకు ఆమె ఇవాళ గోండా చేరుకున్నారు. అయితే టోర్నీలో పాల్గొనేందుకు ఆమెకు భారత రెజ్లింగ్ సమాఖ్య నుంచి అనుమతి దక్కలేదు. షో కాజు నోటీసుకు తగిన వివరణ ఇవ్వలేదని డబ్ల్యూఎఫ్ఐ పేర్కొన్నది. రిటైర్మెంట్ తర్వాత తాను మళ్లీ పోటీపడేందుకు అర్హురాలిని అని ఆమె చెప్పుకున్నది. అయితే స్వదేశీ ఈవెంట్లలో జూన్ 26వ తేదీ వరకు వినేశ్ పోగట్ పాల్గొనడానికి అర్హత లేదని డబ్ల్యూఎఫ్ఐ తన నోటీసులో పేర్కొన్న విషయం తెలిసిందే.రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత అథ్లెట్లు మళ్లీ పోటీల్లో పాల్గొనాలంటే ఆరు నెలల గ్యాప్ ఉండాల్సిందే. ఈ నియమం ప్రకారం ఆమె అర్హురాలు కాదు అని భారత రెజ్లింగ్ సమాఖ్య తన షోకాజులో పేర్కొన్నది. కానీ వినేశ్ మాత్రం అయోధ్య చేరుకున్నది. ప్రపంచ యాంటీ డోపింగ్ ఏజెన్సీలోని రూల్ 5.6.1 ప్రకారం యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కు తన కమ్‌బ్యాక్ గురించి చెప్పినట్లు వినేశ్ వెల్లడించింది. గత జూన్‌లోనే ఈ విషయాన్ని చేరవేసినట్లు ఆమె చెప్పింది.
రిటైర్మెంట్ తర్వాత మళ్లీ పోటీపడాలని భావిస్తున్న అథ్లెట్లు యూడబ్ల్యూడబ్ల్యూ ప్రకారం



టోర్నీకి ఆర్నెళ్ల ముందు వెల్లడించాల్సి ఉంటుంది. కానీ వినేశ్ ఇచ్చిన వివరణతో రెజ్లింగ్ సమాఖ్య సంతృప్తి చెందలేదు. కేవలం అర్హత గురించి మాత్రమే ఆమె వివరణ ఇచ్చిందని, కానీ క్రమశిక్షణా చర్యల గురించి ఆమె ఎటువంటి వివరణ ఇవ్వలేదని డబ్ల్యూఎఫ్ఐ తెలిపింది.
జాతీయ టోర్నీలో పాల్గొంటున్న మహిళా రెజర్లకు ఇవాళ సాయంత్రం 5 నుంచి 7 వరకు వెయిట్ చెకింగ్ చేయనున్నారు. మంగళవారం వాళ్లకు పోటీలు నిర్వహిస్తారు. ఈ టోర్నీలో గెలిచిన వాళ్లకు వరల్డ్ చాంపియన్‌షిప్ ట్రయల్స్‌లో పోటీపడే అవకాశం ఇస్తారు.

# చివరి బంతికి ఫీల్డింగ్ పొరపాటు.. ఆర్సీబీ గెలుపుతో ముంబై ఔట్..


ముంబై ఇండియన్స్, ఆర్సీబీ మధ్య ఆదివారం జరిగిన మ్యాచ్(ఐపీఎల్ 2026)లో ఫైనల్ ఓవర్ ఉత్కంఠంగా సాగింది. ఆఖరి ఓవర్‌లో గెలుపు కోసం ఆర్సీబికి 15 పరుగులు అవసరం కాగా.. చివరి బంతి వరకు ఫైట్ కొనసాగింది. ఆ ఫైనల్ ఓవర్‌ను బవ బౌలింగ్ చేశాడు. చివరి బంతికి రెండు పరుగులు అవసరం ఉన్న సమయంలో.. ఫీల్డర్ చేసిన పొరపాటు వల్ల ముంబై ఓటమి పాలైంది. నాన్ స్ట్రయికర్ ఎండ్ వైపు ఫీల్డర్ బంతిని విసిరి ఉంటే, ఆ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లేది. కానీ ఫీల్డర్ పొరపాటు వల్ల ఆర్సీబీ ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది.నిజానికి రాజ్ బవ ఫైనల్ ఓవర్‌ను పేలవంగా స్టార్ట్ చేశాడు. ఓ వైడ్ వేశాడు. ఆ తర్వాత నోబ్ వేశాడు. ఆ ఓవర్‌లో అతను అయిదు ఎక్స్‌ట్రాలు సమర్పించాడు. అయితే ఆఖరి బాల్‌ను బ్యాటర్ రసిక్‌కు వేశాడు. అతను స్ట్రెయిట్ షాట్ కొట్టాడు. బౌలర్ ఆ బంతిని మిస్‌ఫీల్డ్ చేశాడు. బౌలర్‌కు తాకిన బంతి.. మిడాన్ దిశగా వెళ్లింది. అయితే లాంగ్ ఆన్ వద్ద ఉన్న ఫీల్డర్ బంతిని కలెక్ట్ చేసుకుని, కీపర్ దిశగా విసిరాడు. ఈ లోగో రసిక్ రెండో రన్ పూర్తి చేశాడు. బౌలర్ బవ బంతి వేసిన తర్వాత



పిచ్ మధ్యలోనే ఉండిపోయాడు. దీంతో లాంగ్ ఆన్ ఫీల్డర్ .. నాన్‌స్ట్రయికర్ దిశకు బంతిని విసరలేకపోయాడు. ఒకవేళ నాన్‌స్ట్రయికర్ దిశగా విసిరి ఉంటే, బ్యాటర్ ఔటయ్యేవాడు. దాని వల్ల మ్యాచ్ సూపర్ ఓవర్‌లోకి వెళ్లేది. ఈ ఘటనకు చెందిన వీడియో ఒకటి ఆన్‌లైన్‌లో పోస్టు చేశారు.ముంబై ఇండియన్స్ స్టాండ్ ఇన్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. బవకు చివరి ఓవర్‌ను ఇవ్వడాన్ని సమర్థించుకున్నాడు. యువ క్రికెటర్‌ను నిందించలేమన్నారు. బవ మంచి ఆల్‌రౌండర్ అని, చాలా ప్రాక్టీస్ చేశాడని, జట్టు విజయం కోసం అతను కృషి చేసినట్లు చెప్పాడు. ఈ ఓటమితో ముంబై ఇండియన్స్ జట్టు ప్లే ఆఫ్స్ రేసు నుంచి ఔటయ్యింది.

# ముంబైలో గ్రాండ్‌గా 'పెద్ది' ట్రైలర్ లాంచ్.. పాన్ ఇండియా మార్కెట్‌పై భారీ ఫోకస్

టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న పెద్ది సినిమా ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్స్‌తో భారీ హైప్ తెచ్చుకున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ముంబైలో గ్రాండ్ ఈవెంట్ ద్వారా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసారు. మే 18న ముంబైలో జరగబోయే ఈవెంట్ ద్వారా ట్రైలర్ విడుదల చేస్తున్నట్లు అఫీషియల్ పోస్టర్ ద్వారా తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీ మార్కెట్‌పై కూడా భారీ స్థాయిలో ఫోకస్ పెట్టిన చిత్ర బృందం, ట్రైలర్ లాంచ్‌ను బాలీవుడ్ మీడియా సమక్షంలో నిర్వహిం చేందుకు సిద్ధమవడం చర్చనీయాంశం అయింది. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాలకు ముంబై ప్రధాన ప్రమోషనల్ హబ్‌గా మారిన నేపథ్యంలో 'పెద్ది' టీమ్ కూడా అదే స్ట్రాటజీని ఫాలో అవుతోందని తెలుస్తోంది. ఈ ట్రైలర్ ఈవెంట్‌కు చిత్ర యూనిట్‌తో పాటు పలువురు బాలీవుడ్ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా హిందీ బెల్ట్‌లో సినిమాపై బజ్ పెంచేందుకు ప్రత్యేకంగా మీడియా ఇంటరాక్షన్స్, ఫ్యాన్స్ ఈవెంట్స్ కూడా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. సినిమాలో హీరో పాత్రను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని మాస్ అవతార్‌లో చూపించబోతున్నారనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తి పెంచింది. గ్రామీణ నేపథ్యంతో పాటు భారీ యాక్షన్ ఎలిమెంట్స్, భావోద్వేగ కథాంశం ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తాయని సినీ వర్గాలు




చెబుతున్నాయి. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ట్రైలర్ కోసం ప్రత్యేకంగా హై వోల్టేజ్ యాక్షన్ షాట్స్, ఎమోషనల్ డైలాగ్స్‌ను కట్ చేస్తున్నారని సమాచారం. ముంబైలో ట్రైలర్ లాంచ్ నిర్వహించడం వెనుక మరో ముఖ్య కారణం హిందీ మార్కెట్‌లో భారీ ఓపెనింగ్స్ సాధించాలనే లక్ష్యమేనని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇటీవల దక్షిణాది సినిమాలకు ఉత్తరాదిలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ భారీ ప్రమోషన్ ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఇక సోషల్ మీడియాలో కూడా 'పెద్ది'పై ఇప్పటికే భారీ చర్చ జరుగుతోంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. మొత్తానికి ముంబై వేదికగా జరగనున్న 'పెద్ది' ట్రైలర్ లాంచ్ ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో మరింత బలంగా నిలబెట్టే ఈవెంట్‌గా మారనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# న్యాయం గెలవాలి.. బండి సాయి భగీరథ్ పోక్సో కేసుపై మంచు మనోజ్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు బండి సాయి భగీరథ్ ఓ బాలికపై లైంగికదాడి యత్నం చేసిన వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో బండి సాయి భగీరథ్‌పై హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్) కేసు నమోదవగా.. విచారణకు ప్రభుత్వం సిట్‌ను కూడా ఏర్పాటుచేసింది. కాగా బండి సంజయ్ కొడుకు పోక్సో కేసుపై టాలీవుడ్ యాక్టర్ మంచు మనోజ్ స్పందించాడు.

బండి సంజయ్ కొడుకు వ్యవహారం తనను కలిచివేసిందని.. మైనర్ బాలికల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన పోక్సో కేసులో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం చేయకూడదన్నాడు మంచుమనోజ్. ఎలాంటి రాజకీయ శక్తులు, పవర్ (అధికారం), ప్రభావం, హోదా వల్ల విచారణ పక్క దారి పట్టకుండా చూసి బాధితురాలికి న్యాయం చేయాలన్నాడు.



మైనర్లకు సంబంధించిన కేసులను యుద్ధ ప్రాతిపదికన, జవాబుదారితనం పారదర్శకంగా విచారణ చేయాల్సిన అవసరం ఉంది. ఏదైనా ఆలస్యం చేసినా, నిశ్శబ్దంగా ఉన్నా , ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నా న్యాయవ్యవస్థపై ప్రజలకున్న విశ్వాసం దెబ్బతింటుంది. ఇది రాజకీయాలు, వ్యక్తిత్వాల గురించి కాదు. వాస్తవాలు తప్పక బయటకు రావాలి.. న్యాయం గెలవాలని ఆకాంక్షిస్తూ మంచు మనోజ్ చేసిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

# ఈ వారం ఓటీటీల్లో ఎంటర్‌టైన్‌మెంట్ జాతర.. స్ట్రీమింగ్‌కు సిద్ధమైన సినిమాలు, వెబ్‌సిరీస్‌లు ఇవే!


మే రెండో వారం కూడా ఎంటర్‌టైన్‌మెంట్ ప్రియులకు ఫుల్ ట్రీట్ ఇవ్వబోతోంది. ఒకవైపు థియేటర్లలో కొత్త సినిమాలు సందడి చేయ డానికి సిద్ధమవుతుండగా.. మరోవైపు ఓటీటీ వేదికలపై కూడా పలు ఆసక్తికర చి త్రాలు, వెబ్‌సిరీస్‌లు ప్రేక్షకులను అలరిం చేందుకు రెడీ అయ్యాయి. తమిళ స్టార్ హీరో సూర్య నటించిన 'వీరభద్రుడు', బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా చిత్రం 'పతి పత్నీ ఔర్ వో దో' వంటి సినిమాలు థియేటర్లలో ఆకట్టు కోనున్నాయి. అదే సమయంలో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్, జీ5 వంటి ప్రముఖ ఓటీటీ వేదికల్లో కూడా పలు కొత్త కంటెంట్‌లు స్ట్రీమింగ్‌కు సిద్ధమయ్యాయి. హాలీవుడ్ యాక్షన్ నుంచి థ్రిల్లర్ వెబ్‌సిరీస్‌లు, సస్పెన్స్ డ్రామాల వరకు ఈ వారం ప్రేక్షకులకు విభిన్నమైన వినోదం అందు




బాటులోకి రానుంది. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలయ్యే కంటెంట్‌ప్రపంచవ్యాప్తంగా భారీ అభిమాన గణం ఉన్న వెబ్‌సిరీస్ 'బెర్లిన్: అండ్ ది లేడీ విత్ యాన్ ఎర్మైన్' మే 15 నుంచి స్ట్రీమింగ్ కానుంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో రూపొందిన ఈ సిరీస్‌పై మంచి అంచనాలు ఉన్నాయి .మలయాళ చిత్రం 'ఒరు దూరహ సాహ చర్యతిల్' మే 13 నుంచి ప్రేక్షకులకు అందు బాటులోకి రానుంది. భావోద్వేగ కథాంశంతో తెరకెక్కిన ఈ సినిమా ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే యాక్షన్ ఫాంటసీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'డెవిల్ మే క్రై: సీజన్ 2' మే 12 నుంచి స్ట్రీమింగ్ కానుంది. అమెజాన్ ప్రైమ్‌లో కొత్త వెబ్‌సిరీస్‌లుప్ర పపంచవ్యాప్తంగా క్రేజ్ సంపాదించిన 'గుడ్ ఆమెన్స్' వెబ్‌సిరీస్ మూడో సీజన్ మే 13 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఫాంటసీ, కామెడీ మేళవింపుతో రూపొందిన ఈ సిరీస్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే యూత్‌ఫుల్ డ్రామాగా రూపొందిన 'ఆఫ్ క్యాంపస్: సీజన్ 1' కూడా మే 13 నుంచే ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. జియో హాట స్టార్‌లో హాలీవుడ్ యాక్షన్‌హాలీవుడ్ యాక్షన్ ప్రియుల కోసం 'ద పనిషర్: వన్ లాస్ట్ కిల్' మే 12 నుంచి స్ట్రీమింగ్ కానుంది. యాక్షన్, రివెంజ్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులకు మంచి థ్రిల్ ఇవ్వనుంది. సింప్లీ సౌత్‌లో 'కాళిదాస్ 2'సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాల అభిమానులు ఎదురుచూస్తున్న 'కాళిదాస్ 2' మే 12 నుంచి స్ట్రీమింగ్ కానుంది. మొదటి భాగం మంచి విజయాన్ని సాధించడంతో సీక్వెల్‌పై కూడా ఆసక్తి నెలకొంది. జీ5లో కొత్త మరాఠీ కంటెంట్‌మరాఠీ వెబ్‌సిరీస్ 'తిఘీ' మే 15 నుంచి స్ట్రీమింగ్ కానుంది. కుటుంబ కథా నేపథ్యంతో రూపొందిన ఈ సిరీస్ ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి.

మొత్తానికి ఈ వారం థియేటర్లతో పాటు ఓటీటీల్లో కూడా ప్రేక్షకులకు వినోదం కొరత ఉండదనే చెప్పాలి. యాక్షన్, థ్రిల్లర్, ఫాంటసీ, ఫ్యామిలీ డ్రామా ఇలా అన్ని రకాల కంటెంట్‌లు అందుబాటులోకి రానుండటంతో మూవీ లవర్స్‌కు ఇది ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ వీక్‌గా మారనుంది.

# ప్రియాంకా చోప్రా వారణాసి షూటింగ్ అప్‌డేట్..!




ఎస్ఎస్ రాజమౌళి –మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసిబాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరి యాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూట ింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసు కుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేర ందాం'అంటూ ఇన్‌స్టా గామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియా ంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటి ంగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై నటిస్తున్నారు.

# విజయ్‌ను దేవుడిలా ఆరాధించేవారు .. తన ఫస్ట్ హీరో గురించి ప్రియాంక చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు

గ్లోబల్ స్టార్‌గా ఓ వెలుగు వెలుగుతున్న ప్రియాంక చోప్రా సినీ ప్రయాణం ఏ హీరోతో మొదలైందో తెలుసా?. అతను మరెవరో కాదు తమిళ నటుడు, ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కావడం విశేషం. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, ఆయన గురించి గతంలో ప్రియాంక చోప్రా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతున్నాయి. 2002లో విడుదలైన తమిజన్ సినిమాతో ప్రియాంక చోప్రా సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. ఈ చిత్రంలో విజయ్ హీరోగా నటించగా, ప్రియాంక హీరోయిన్‌గా కనిపించారు. అప్పట్లో కొత్తగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రియాంకకు తమిళ భాష కూడా తెలియదట. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నాకు అప్పట్లో తమిళం అస్సలు రాదు. డైలాగులను కాగితంపై రాసుకుని బట్టీ పట్టి చెప్పేదాన్ని. సినిమాల షూటింగ్ ఎలా జరుగుతుంది? సెట్స్‌లో పరిస్థితులు ఎలా ఉంటాయి? అనే విషయాలపై కూడా పెద్దగా అవగాహన లేదు. థియేటర్‌లో సినిమాలు చూడడమే నాకు తెలిసిన అనుభవం అంటూ



గుర్తుచేసుకున్నారు. అయితే 'తమిళన్' షూటి ంగ్ సమయంలో విజయ్‌కు ఉన్న అభిమాన గణాన్ని చూసి తాను పూర్తిగా ఆశ్చర్యపోయానని ప్రియాంక తెలిపారు. షూటింగ్ జరుగుతున్న ప్రదేశాలకు వందలాది అభిమానులు వచ్చేవ ారని, సెట్స్‌లోకి రావడానికి కూడా పోటీ పడే వారని చెప్పారు. విజయ్ డ్యాన్స్ చేస్తున్నా, డైలా గులు చెబుతున్నా అభిమానులు ఆయననే చూస్తూ ఉండేవారు. ఆ క్రేజ్ చూసి నేను షాక్ అయ్యాను. ప్రజలు విజయ్‌ను దేవుడిలా ఆరాధి స్తున్నారనే భావన నాకు కలిగింది అంటూ ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇక ప్రియాంక చోప్రా తల్లి మధు చోప్రా కూడా గతంలో విజయ్ వ్యక్తిత్వంపై ప్రశంసలు కురిపించారు. షూటింగ్ సమయంలో విజయ్ ప్రియాంకను ఎంతో గౌరవంగా చూసుకు నేవారని, కొత్త హీరోయిన్ అయినప్పటికీ ఎంతో సహకరిం చారని తెలిపారు. మొదట్లో విజయ్‌తో సమా నంగా డ్యాన్స్ చేయడం ప్రియాంకకు కాస్త కష్టంగా అనిపించిందని, కానీ ఆమె కఠిన సాధనతో తన ప్రతిభను నిరూపించుకుందని చెప్పారు. అలాగే 'తమిళన్' సినిమా అనుభవమే ప్రియాంకను వెల్లడించారు.

# కల్కి 2' కోసం భారీ ప్లాన్.. 2027లో ప్రభాస్ విశ్వరూపం ఖాయమా?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, వైవిధ్యభరిత దర్శకుడు నాగ్ అశ్విన్ కలయికలో వచ్చిన కల్కి 2898 ాణ భారతీయ సినిమా స్థాయిని ప్రపంచవ్యాప్తంగా మరోస్థాయికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ విజువల్ వండర్ ఇప్పుడు రెండో భాగంతో మరింత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుందనే వార్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున ్నాయి. మొదటి భాగం ముగింపులో వచ్చిన ట్విస్టులు, ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఎలివేషన్స్, కమల్ హాసన్ ఎంట్రీ ప్రేక్షకుల్లో భారీ ఉత్కంఠను రేకెత్తించాయి. దీంతో ఇప్పుడు అందరి దృష్టి 'కల్కి 2'పైనే ఉంది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని 2027 డిసెంబర్ నాటికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. భారీ స్థాయిలో ఉండే విజువల్ ఎఫెక్ట్స్, సీజీఐ పనుల కోసం ఎక్కువ సమయం అవసరమవుతుండటంతో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని చిత్ర బృందం



భావిస్తున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో భారతీయ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే సీక్వెల్‌కు సంబంధించిన సుమారు 30 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్స్‌లో అమితాబ్ బచ్చన్,కమల్ హాసన్ లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రభాస్ ప్రస్తుతం 'స్పిరిట్', 'ఫౌజీ' వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ, వచ్చే ఏడాది ప్రారంభంలో 'కల్కి 2' కీలక షెడ్యూల్స్‌లో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం.

మేకర్స్ ప్రణాళిక ప్రకారం 2027 ఏప్రిల్ నాటికి మొత్తం షూటింగ్ పూర్తి చేసి, ఆ తర్వాతి నెలలను పూర్తిగా పోస్ట్ ప్రొడక్షన్ పనులకే కేటాయించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సీక్వెల్‌లో ప్రభాస్ పోషిస్తున్న భైరవ, కర్ణ పాత్రలకు మరింత ప్రాధాన్యం ఉండనుందని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రభాస్, కమల్ హాసన్ మధ్య జరిగే పవర్‌ఫుల్ పోరాట సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి భాగం కేవలం కథకు పరిచయం మాత్రమేనని, అసలు యుద్ధం రెండో భాగంలోనే ప్రారంభ మవుతుందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. దీంతో 'కల్కి 2'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అన్ని అనుకున్నట్లే జరిగితే 2027 డిసెంబర్‌లో 'కల్కి 2' ప్రపంచవ్యాప్తంగా భారీ సంచలనం సృష్టించడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# ఏంటి 'విశ్వంభర' రెండు భాగాలుగా వస్తుందా... క్లారిటీ ఇచ్చిన దర్శకుడు


మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభరపై మరోసారి సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ మొదలైంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారనే వార్తలు ఇటీవల వైరల్‌గా మారాయి. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో త్రిష కథానాయికగా నటిస్తోంది. చాలా కాలం క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమా, పలు కారణాలతో వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. ముఖ్యంగా ప్రస్తుతం టాలీవుడ్‌లో సీక్వెల్స్ ట్రెండ్ బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో, 'విశ్వంభర'ను కూడా రెండు భాగాలుగా తీసుకురావాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం జోరందుకుంది.

అయితే ఈ వార్తలపై దర్శకుడు వశిష్ట తాజాగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. "రెండు పార్ట్స్‌గా వస్తున్న విశ్వంభర" అంటూ సోషల్ మీడియాలో వచ్చిన ఓ పోస్టుకు స్పందించిన ఆయన.. "అవునా.. నిజమా?" అంటూ వెటకారంగా రిప్లై ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ సినిమా రెండు భాగాలుగా విడుదలయ్యే ఆలోచన లేదనే విషయం స్పష్టమైంది. ఇక సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినప్పటికీ, విడుదల మాత్రం ఇంకా ఆలస్యమవుతోంది. దీనికి ప్రధాన కారణం భారీ స్థాయిలో జరుగుతున్న విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ పనులేనని సినీ వర్గాలు చెబుతున్నాయి.



సినిమా మొత్తం విజువల్ ఫాంటసీ ప్రపంచం నేపథ్యంలో తెరకెక్కుతుండటంతో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సమాచారం. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి స్వయంగా వీఎఫ్ఎక్స్ పనులను పర్యవేక్షిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతి ఫ్రేమ్‌పై జాగ్రత్తలు తీసుకుంటున్నారట. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కోసం 'హను-మాన్' ఫేమ్ గౌర హరిని కూడా రంగంలోకి దింపినట్లు సమాచారం. మొత్తానికి 'విశ్వంభర' సాధారణ ఫాంటసీ చిత్రం కాకుండా, తెలుగు ప్రేక్షకులకు భారీ విజువల్ విందుగా నిలవబోతుందనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# ప్రేమ గురించి భావోద్వేగాన్ని వ్యక్తం చేసిన నటి త్రిష



ఫిల్మ్ స్టార్ త్రిష ఇవాళ తన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైందే అని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు పెట్టారు. నీలిరంగు చీరలో త్రిష ఆకట్టుకున్నది. తమిళనాడు సీఎంగా ఆదివారం విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌కు ఈసారీలోనే ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష ఇవాళ తన సోషల్ మీడియా పోస్టుతో తన భావోద్వేగాన్ని మరింత స్పష్టంగా వ్యక్తం చేశారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో సందడి చేసిన నటి త్రిష.. తన పోస్టులో ప్రేమ గొప్పతనాన్ని వ్యక్తం చేశారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567